WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాదరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
94940 54338
https://youtube.com/@PrabhathaSuryuduNews

PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ,రంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 17, ఎడిటర్,చెరుకు ఉపేందర్, పేజిలు : 8, వెల రూ. 5, గురువారం - 19 - జూన్ - 2025

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## నకిలీ కరెన్సీ కేసులో విదేశీయుడికి బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నో.. కీలక వ్యాఖ్యలు

### నకిలీ కరెన్సీ కేసులో విదేశీ నిందితుడికి సుప్రీంకోర్టులో చుక్కెదురు



బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం

ఇలాంటి చర్యలు ఆర్థిక వ్యవస్థకు పెను విఘాతమని తీవ్ర వ్యాఖ్యలు

నిందితుడి నుంచి రూ.8 లక్షల నకిలీ నోట్లు, పరికరాలు స్వాధీనం

నిందితుడు పరారయ్యే అవకాశం ఉందని కోర్టు ఆందోళన వ్యక్తం

నేరం రుజువైతే దీర్ఘకాల శిక్ష పడే అవకాశం ఉందని వెల్లడి

2లో

## భారత్-పాక్ ఒప్పందంలో మీ ప్రమేయం లేదు: ట్రంప్‌తో మోదీ స్పష్టం

'జీ7 శిఖరాగ్ర సదస్సు అనుబంధంగా ప్రధాని మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ



ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత ట్రంప్.. మోదీకి ఫోన్ చేసి సంతాపం

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో అండగా ఉంటామన్నారు


# గోదావరి - బనకచర్లకు ఆనాడే అంకురార్పణ జరిగింది

### రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీ పడేది లేదు

రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్టు నమస్తే తెలంగాణలో రాశారు

తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధారమని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యం

"21-9-2016న కేంద్ర ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది



హైదరాబాద్: 2019 అక్టోబరులో కేసీఆర్, జగన్ కలిసి గోదావరి జలాలను రాయలసీమకు తరలించటంపై చర్చించుకున్నారు.. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఆనాడే అంకురార్పణ జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంపై అఖిలపక్ష ఎంపీలతో సమావేశం అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్టు నమస్తే తెలంగాణలో రాశారు మిగతా..2లో


## హైదరాబాద్‌లో గూగుల్ సంస్థకు మా 'వాళ్లే' పోటీ!

హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

డిజిటల్ భద్రతే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని వెల్లడి

నైపుణ్యాభివృద్ధికి రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్న సీఎం

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడి



హైదరాబాద్: హైటెక్ సిటీలో గూగుల్ సెక్యూరిటీ ఇంజినీరింగ్ సెంటర్ 2 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, దానికి సమీపంలోనే ఇందిరా మహిళా శక్తి సెంటర్ మూడున్నర ఎకరాల్లో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ మహిళలు గూగుల్‌కు గట్టి పోటీ అని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. బుధవారం హైదరాబాద్‌లో గూగుల్ మిగతా..2లో



## బ్రిటన్ మాజీ ప్రధానితో భేటీ కానున్న రేవంత్ రెడ్డి

ఢిల్లీకి పయనమవుతున్న రేవంత్ రెడ్డి

రెండు రోజుల పాటు ఢిల్లీలో బిజీగా గడపనున్న సీఎం

పెట్టుబడులే లక్ష్యంగా టోనీ బ్లెయిర్ తో చర్చలు

2లో

## తెలంగాణ రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఉత్తమ్ కుమార్‌రెడ్డి

గోదావరి-బనకచర్లపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి

### ఫీజిబులిటీ నివేదిక సమర్పించింది



"గోదావరి-బనకచర్లపై అన్ని పార్టీలతో చర్చలు జరుపుతున్నాం


హైదరాబాద్: ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అఖిలపక్ష ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి,



## రేవంత్ రెడ్డి ఆ పని చేస్తేనే నామినేషన్లు వేయనిస్తాం

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న కవిత
- బీసీ రిజర్వేషన్లకు రేవంత్ అనుమతి తీసుకురావాలని డిమాండ్
- మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని సూచన

## కేసీఆర్, జగన్ నా ఫోన్ ట్యాప్ చేయించారు... రేవంత్, చంద్రబాబు విచారణను వేగవంతం చేయాలి



2లో

తన వ్యక్తిగత సంభాషణలు దొంగచాటుగా విన్నారన్న షర్మిల

ఇది వ్యక్తిగత గోప్యతకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్య

## జీ7 వేదికగా ఏఐ డీప్‌ఫేక్‌లపై ప్రధాని మోదీ ఆందోళన

ఏఐ రూపొందించిన కంటెంట్‌కు వాటర్‌మార్క్ ఉండాలని సూచన

ఏఐ సమస్యల పరిష్కారానికి ప్రపంచస్థాయి పాలన అవశ్యమని ఉద్ఘాటన



2లో

పునరుత్పాదక ఇంధన వనరులతోనే సాంకేతికత ఆధారిత సమాజ నిర్మాణం సాధ్యమని వెల్లడి

భారత్ టెక్నాలజీని ప్రజలకు చేరువ చేసి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిందని వివరణ

## కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి లోకేశ్ భేటీ

కేంద్రమంత్రి పాశ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన లోకేశ్

రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి

ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని పాశ్వాన్ హామీ

'యువగళం' పుస్తకాన్ని చిరాగ్ పాశ్వాన్‌కు అందించిన లోకేశ్



అమరావతి: పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి మిగతా..2లో

# కూటమి గెలిచాక వారిని ఊరు విడిచి వెళ్లిపోమన్నారు

## పల్నాడు జిల్లాలో జగన్ తీవ్ర ఆరోపణలు

- పల్నాడు జిల్లా రెంటపాళ్లలో మాజీ సీఎం జగన్ పర్యటన
- ఆత్మహత్య చేసుకున్న ఉపసర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబానికి పరామర్శ
- ఏపీలో అభివృద్ధి, సంక్షేమం లేవని, 'రెడ్ బుక్ రాజ్యాంగం' నడుస్తోందని విమర్శ
- నాగమల్లేశ్వరరావును బెదిరించిన సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



పల్నాడు జిల్లా : రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామానికి చెందిన కోర్లకుంట వెంకటేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయమే దీనికి నిదర్శనమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన రెంటపాళ్లలో పర్యటించి, ఆత్మహత్యకు పాల్పడిన నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకుముందు నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు.

"పోలీసు వేధింపులతోనే ఆత్మహత్య"

గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజున రెంటపాళ్ల ఉపసర్పంచ్‌గా ఉన్న నాగమల్లేశ్వరరావుపై తెలుగుదేశం, జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేశారని జగన్ ఆరోపించారు. ఆ ఆరోపణలతో పోలీసులు ఆయనను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి తీవ్రంగా అవమానించారని అన్నారు. ఎన్నికల్లో కూటమికి అనుకూల ఫలితాలు వచ్చిన తర్వాత నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడులు చేసి, ఊరు విడిచి వెళ్లిపోవాలని, లేకపోతే రౌడీ షీట్ తెరుస్తామని స్వయంగా సీఐ బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. "జూన్ 5వ తేదీ రాత్రి పోలీసులు నాగమల్లేశ్వరరావును వదిలిపెట్టగా, ఆయన నేరుగా గుంటూరులోని తన సోదరుడి ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి తన తండ్రి వెంకటేశ్వరరావుకు ఫోన్ చేసి, పోలీసులు తనను బెదిరించిన తీరును వివరించారు. పోలీసుల వేధింపుల వల్లే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. తండ్రి ఎంత ప్రయత్నించినా కుమారుడిని మిగతా..2లో



## ఫాస్టాగ్ వార్షిక పాస్.. ఇదో గేమ్ ఛేంజర్: పవన్ కల్యాణ్

ఫాస్టాగ్ వార్షిక పాస్‌ల ప్రకటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం

ఇది రహదారి ప్రయాణంలో గొప్ప మార్పు తెస్తుందన్న పవన్

రూ. 3వేల పాస్‌తో వాహనదారులకు ఆర్థిక వెసులుబాటు

2లో

## స్టార్‌లింక్‌కు భారత్ లైసెన్స్..


### కేంద్రమంత్రితో స్పేస్‌ఎక్స్ ప్రెసిడెంట్ కీలక సమావేశం

స్పేస్‌ఎక్స్ ప్రెసిడెంట్ గ్విన్ షాట్‌వెల్‌తో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా భేటీ

భారత్‌లో స్టార్‌లింక్‌కు లైసెన్స్ ఇవ్వడాన్ని ప్రశంసించిన షాట్‌వెల్

శాటిలైట్ కమ్యూనికేషన్లలో సహకారంపై ఫలవంతమైన చర్చలు

దేశంలో జీఎంపీసీఎస్ అనుమతి పొందిన మూడో శాట్‌కామ్ కంపెనీగా స్టార్‌లింక్



2లో

మారుమూల ప్రాంతాలకు హై-స్పీడ్ ఇంటర్నెట్ అందించడమే లక్ష్యం

కొత్త జాతీయ భద్రతా మార్గదర్శకాలకు అనుగుణంగా స్టార్‌లింక్‌కు అనుమతి



## అమిత్ షాతో మంత్రి నారా లోకేశ్ భేటీ

రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ

సాయంత్రం మరికొందరు కేంద్ర మంత్రులతో లోకేశ్ భేటీ అయ్యే అవకాశం

PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# రైతుల ముఖాల్లో ఆనందం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ.**

**జిల్లాలోని 2,25,490 మంది రైతుల ఖాతాలలో రూ.134.43 కోట్ల నిధులు ఇప్పటికే జమ.**

**రైతు భరోసాతో అన్నదాతకు ఆదరువు కల్పించిన ప్రభుత్వం.**



మెదక్ జూన్ 18: జిల్లాలో వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన మెదక్ జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ వానాకాలం 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో అర్హులైన అందరి రైతులకు నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయం

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు

# అప్పగించిన ఎస్సై బిట్ల పెర్సిస్




నిర్మల్ జిల్లా ముధోల్ జూన్ 17 :ఓ వ్యక్తి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను ముధోల్ పోలీసులు తిరిగి అప్పగించారు.సుమారు రూ. పది వేల విలువైన మొబైల్ ఫోన్లను సంబంధిత బాధితులకు ముధోల్ పోలీసులు అందించారు. వివరాల్లోకి వెళ్తే.. బ్రాహ్మణ్ గావ్ గ్రామానికి చెందిన సందోళ్ల అజయ్ పని నిమిత్తం మలేగావ్ వైపు వెళ్తుండగా రోడ్డు పై మొబైల్ ఫోన్ దొరికింది.అట్టి రెడీమి ఫోన్ ను ముధోల్ పోలీస్ స్టేషన్ కు తీసుకు వెళ్ళి ఇచ్చిన వెంటనే ఎస్ఐ బిట్ల పెర్సిస్ మొబైల్ ఫోన్ చెక్ చేసి మాలేగాం గ్రామానికి చెందిన పరమేష్ అనే మొబైల్ ఫోను గుర్తించి సదరు వ్యక్తికి అప్పగించారు.వెంటనే స్పందించి ఫోన్ తిరిగి వచ్చేలా చేసిన సందోళ్ల అజయ్,పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

## దివ్యాంగ్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యం లో

# నోట్ పుస్తకాలు, పెన్నులు,పంపిణీ




నిర్మల్ జిల్లా భైంసా జూన్ 17 : భైంసా మండలంలోని వాలేగాం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దివ్యాంగ్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యం లో నోట్ పుస్తకాలు, పెన్నులు,పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ప్రతి ఏడాది ఉచితంగా నోటు పుస్తకాలు,పెన్నులు, బ్యాగులు,పెన్సిల్లను అందించడం పట్ల ప్రధానోపాధ్యాయులు రాధిక కృతజ్ఞతలు తెలిపారు.దివ్యాంగ్ శక్తి ఫౌండేషన్ అధ్యక్షులు పి.మహేష్ మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలు వారు అందించే ఈ సహకారంతోపాటు పిల్లలు కూడా బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోనియా,దివ్యాంగ్ శక్తి ఫౌండేషన్ సెక్రటరీ పి లక్ష్మన్,పంచాయతీ కార్యదర్శి పోతన్న, ఫీల్డ్ అసిస్టెంట్ ఈర్వంత్,భూమన్న,ఉస్మాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మరో విమానంలో సమస్య..

# అందులో మాజీ సీఎం




ఢిల్లీ నుంచి రాయ్పూర్ చేరుకున్న ఇండిగో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. ఇందులో ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేశ్ బఘేల్ కూడా ఉన్నారు. టెక్నికల్ సమస్యతో 40 నిమిషాల పాటు ఫ్లైట్ డోర్లు తెరుచుకోలేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందారు. తర్వాత డోర్లు తెరుచుకోవడంతో అందరూ సురక్షితంగా కిందకి దిగారు.కాగా ఇటీవల అహ్మదాబాద్ ఫ్లైట్ క్రాష్ ఘటనలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మరణించిన విషయం తెలిసిందే.

## 2027 ఫిబ్రవరి నెలలో జమిలి ఎన్నికలు:ప్రహ్లాద్ జోషి



న్యూ ఢిల్లీ: జూన్ 18: భారతదేశం మొత్తం ఒకేసారి 2027 ఫిబ్రవరిలో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు (జమిలీ) నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం అవుతుంది.జమిలీ ఎన్నికలకు మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ గారి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు.కమిటీ కూడా పూర్తీ స్థాయిలో పరిశీలన జరిపి తన నివేదికను కేంద్ర ప్రభుత్వంకు అందజేసింది.జమిలి ఎన్నికలు జరగాలి అంటే రాజ్యాంగంలో 5 ఆర్టికల్స్(ఆర్టికల్ 83,85,172,174,356) లు రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా చెయ్యాలని సూచించింది.ఈ బిల్లు ఆక్సెప్ట్ అవ్వాలి అంటే లోక్ సభ,రాజ్య సభ లో 67% మంది సపోర్ట్ చెయ్యాలి.14 రాష్ట్రాలు అసెంబ్లీలు సపోర్ట్ చెయ్యాలి.అలా మద్దతు ఇస్తే బిల్లు రాజ్యాంగ పరిధిలోకి వస్తుంది.ఈ బిల్లు 2024 ఈ శీతాకాల సమావేశాల్లోనే పార్లమె%శీ%టులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది.ఈ బిల్లుకు పార్లమెంట్ లో మద్దతు లభిస్తే 2027 ఫిబ్రవరిలో ఉత్తర ప్రదేశ్ ఎన్నికలతో పాటు దేశం మొత్తం అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు నిర్వహిస్తుంది.ఈ ఎన్నికలు జరిగిన 100 రోజుల తర్వాత మున్సిపల్,గ్రామ పంచాయితి ఎన్నికలు నిర్వహిస్తుంది.దేశం మొత్తం పరిపాలన సౌలభ్యం కొరకు ఈ జమిలి ఎన్నికలు జరపనున్నట్లు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ భరోసా

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుంది

మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలి

10 సంవత్సరాల పాటు ప్రజలు రైతుల ఉసురు పోసుకున్న కేసీఆర్

మీరు చేసిన పాపాలు అవినీతి అంత బయటపడింది




జూన్ 18 సిద్దిపేట రైతులకు అండగా కాంగ్రెస్ భరోసాను ఎల్లప్పుడూ అందిస్తుంది అని కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుండి ఎప్పుడు రైతుల పక్షాన నిలబడింది అని కాంగ్రెస్ ది రైతుల ప్రభుత్వం అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్దిపేటలో వానకాలం సందర్భంగా రైతులకు రైతు బంధును వారి ఖాతాలోకి నగదు జమ చేసి భరోసా కల్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే వెనక్కి తీసుకోదు అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం అని ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుంది అని మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలి దీవించాలని అని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు అని అన్నారు. 10 సంవత్సరాల పాటు ప్రజలు రైతుల ఉసురు పోసుకున్న కేసీఆర్ ను ప్రజలు క్షమించరు అని అన్నారు. మీరు చేసిన పాపాలు అవినీతి అంత బయటపడింది అని ప్రజలు రైతులు అన్ని గమనిస్తున్నారు అని అన్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ ఈకార్ రేసింగ్ కాళేశ్వరంలాంటి ప్రతి పథకంలో అవినీతి జరిగింది అని మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబం త్వరలోనే జైలుకెళ్లడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ ఆలకుంట మహేందర్ పట్టణ ప్రధాన కార్యదర్శి గేదరి మధు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హర్షద్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం ఫయాజ్ అనిల్ పవన్ విగ్నేష్ చందు సుధీర్ నజ్జు తదితరులు పాల్గొన్నారు

## భైంసాలో వృద్ధ దంపతులకు బురిడికొట్టి

# రెండు తులాల బంగారు చైన్ అపహరణ

నడుచుకుంటూ వెలుతున్న జంటను అధికారులమంటూ అడ్డగింత

మెడలోని బంగారు చైన్ ను దాచుకోవాలని సూచన

పేపర్లో ముడిచి పెట్టిస్తామని తీసుకొని మస్కా

మట్టి పెట్టి పేపర్ అందించి బంగారు చైన్ తో ఉడాయింపు

బాధిత వృద్ధులు కుంటాల మండలం అంబకంటివాసులు




నిర్మల్ జిల్లా భైంసా జూన్ 17 :రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలో కుంటాల మండలంలోని అంబకంటి గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు రాజవ్వ, గోవింద్ లకు ముగ్గురు ఆగంతకులు బురిడి కొట్టించి రెండు తులాల బంగారు చైన్ ను అపహరించుకపోయిన సంఘటన చోటు చేసుకుంది. వృద్ధ దంపతులు తమ సమీప బంధువు ఇంట్లో జరుగుతున్న శుభ కార్యక్రమంలో పాల్గోనేందుకు గాను మంగళవారం మధ్యాహ్నం వేళలో బస్సులో భైంసాకు వచ్చారు. స్థానిక పిప్రి కాలనీ బస్టాండ్ వద్ద బస్సు దిగి కాలనీ వైపు నడుచుకుంటూ వెలుతుండగా అక్కడి మార్గంలో ద్విచక్ర వాహనంపై కాపు కాచి ఉన్న ముగ్గురు ఆగంతకులు వృద్ధ జంటను ఆపి తాము అధికారులమంటూ మాట్లాడారు. చోరీలు అధికమైన దృష్ట్యా బంగారు చైన్ మెడలో నుంచి తీసివే సి లోపల పెట్టుకోవాలంటూ సూచించారు. అగంతకులలో ఒకరు ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం తాను ధరించిన బంగారు చైన్, రెండు ఉంగరాలను తీసి ఇవ్వగా మిగతా ఇద్దరు అగంతకులు వాటిని పేపర్ పొట్లంలో వేసి ఇచ్చారు. వాటిని తీసుకొని వృద్ధ దంపతుల ముందు నుంచి మూడవ ఆగంతకుడు అక్కడి నుంచి నడుచుకుంటూ ముందుకు వెళ్లిపోయాయి. ఇది చూసిన వృద్ధ దంపతులు నిజమని నమ్మి అగంతకులు చెప్పినట్టే చేసారు. వృద్ధురాలు రాజవ్వ తాను ధరించిన బంగారు చైన్ ను మెడలో నుంచి తీసివేయగా ఆగంతడొకరు తాను పేపర్ పొట్లంలో పెట్టి ఇస్తానని నమ్మించి వృద్ధురాలి నుంచి బంగారు చైను ను తీసుకున్నారు. మరో అగంతకుడు వృద్ధ దం పతులను మాటల్లో పెట్టగా మిగతా అగంతకుడు బంగారు చైన్ ను దాచిపెట్టి ముందుగాను తాను సిద్ధం చేసి ఉంచుకున్న మట్టి పెట్టి చుట్టిన పేపర్ కవర్ ను అందించి సంచిలో వేసుకో వాల్సిగా సూచించారు. దీంతో వృద్ధురాలు అగంతకులు అందించిన మట్టి పేపర్ కవరును సంచిలో వేసుకొని నడుచుకుంటూ బంధువుల ఇంటి వైపు వెళ్లింది. ఇదే సమయంలో ఆ గంతకులు బైక్ పై అక్కడి నుంచి ఉడాయించారు. కొద్ది మేర దూరం వెళ్లిన అనంతరం వృద్ధుడు గోవింద్ పేపర్ పొట్లం తీసి బంగారు చైన్ వేసుకోవాల్సిందిగా భార్య రాజవ్వకు సూ చించారు. వెంటనే వృద్ధురాలి పొట్లం విప్పి చూడగా అందులో బంగారు చైన్ కు బదులుగా మట్టి, చిన్నపాటి కంకర కనిపించడంతో ఖంగుతిని తాము మోసపోయినట్లుగు గుర్తించి లబోదిబోమన్నారు. రోదిస్తూ తాము మోసపోయిన వైనాన్ని బంధువులకు సమాచారం అందించారు. సంబంధిత సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు ఘటన స్థలికి చేరుకొని వృద్ధ దంపతుల నుంచి వివరాలు సేకరించారు. అగంతకుల అచూకి కోసం గాలింపు చర్యలను చేపట్టారు.



## భారత కమ్యూనిస్టు పార్టీ 4వ మహాసభల గోడ ప్రతులు విడుదల


**- సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్**




రామకృష్ణాపూర్ జూన్ 18 : భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా నాలుగవ మహాసభలు ఈనెల 21, 22 తేదీల్లో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని రామకృష్ణాపూర్ సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ అన్నారు. సందర్భంగా బుధవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆ మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కోనమనేని సాంబశివరావు, జాతీయ నాయకుడు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యులు కలవేని శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య లు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు, యూనియన్, విద్యార్థి యువజన మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు నక్క వెంకటస్వామి, కాదండి సాంబయ్య, మాదాసు శంకర్, మారపల్లి రవి, మామిడి గోపి, గాజుల మణెమ్మ, చిరంజీవి, కారకూరి రాయలింగు, మద్దెల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్, లో పెరగనున్న నియోజకవర్గాలు

హైదరాబాద్: (నవ్య న్యూస్ తెలుగు దినపత్రిక) జూన్ 18 : జిల్లాల్లో నియోజకవర్గాల సంఖ్య పెరగనుంది. ప్రస్తుతం ఉమ్మడి 14, 15 ఉండగా లో 9, 2 సీట్లు పెరగనున్నాయి. 2 జిల్లాల్లో నియోజకవర్గాల సంఖ్య 40కి పెరగనుంది. 2027 మార్చి నాటికి జనాభా లెక్కలు పూర్తికానుండగా అదే ఏడాది చివర్లో కొత్త నియోజకవర్గాలు ఏర్పాటు కానున్నాయి. 2001 సెన్సస్ ప్రకారం సగటున 2,30,064 మందిని నియోజకవర్గానికి కేటాయించనుంది. దీనికి 10% అటుఇటుగా కేటాయింపులు ఉండొచ్చు.



## మానవత్వం చాటిన సిద్దిపేట ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్




జూన్ 18 సిద్దిపేట: చిట్టాపురం శ్యామల భర్త నాగరాజు, వయస్సు 30 సంవత్సరములు, నివాసం కోటిలింగాల టెంపుల్ ఏరియా సిద్దిపేట పట్టణం. కుటుంబ కలహాలతో పిల్లలతో యుక్తంగా ఆత్మహత్య చేసుకుంటానని ఇంటి నుండి బయలుదేరగా సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ వద్ద అటు ఇటు తిరుగుచుండగా గమనించిన సిద్దిపేట ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్, ఆమెను గమనించి ఆమె దగ్గరికి వెళ్లి వివరాలు కనుక్కొని అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కౌన్సిలింగ్ నిర్వహించి. మీ ఆయన ఫోన్ నెంబర్ ఇస్తే పిలిపించి అప్పగిస్తామని చెప్పగా నేను వెళ్ళను అని చెప్పగానే సిద్దిపేట సఖి సెంటర్ వారికి ఫోన్ చేసి వారిని పిలిపించి అప్పగించి మానవత్వాన్ని చాటారు.

## సెటిల్మెంట్లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు: కెటిఆర్

హైదరాబాద్: కాంగ్రెస్ హయాంలో సెటిల్మెంట్లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు మారాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు విమర్శించారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేశాడని ఫిర్యాదు చేస్తే ఉల్టా తమ పార్టీ నేత కర్కబోయిన కుంటయ్యపైనే కేసు బనాయించి వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. సివిల్ మ్యాటర్ లో దూరి పోలీసులు సెటిల్మెంట్లు, అరాచకాలు చేయడం సమాజానికి ఎంత మాత్రం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ నేత భూమిని కబ్జా చేయడంతో ఆత్మహత్య చేసుకున్న బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి కర్కబోయిన కుంటయ్య కుటుంబాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇవాళ సిరిసిల్లలో పరామర్శించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఏం చెబితే అది చేయడాన్నే డ్యూటీగా భావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపట్టమన్నారు. తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదన్నారు. మొన్న ఎసిబి విచారణ జరుగుతున్నప్పుడు తన కోసం హైదరాబాద్ దాకా వచ్చి ధైర్యం చెప్పిన కుంటయ్య అదే రోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి తన మనసు కకావికలమైందన్నారు. రాజకీయ నాయకులు అంటే అందరూ ఏదోదో ఊహించుకుంటారని, బయటికి గంభీరంగా కనిపడ్డా లోపల దుఃఖాన్ని దాచుకొని ఓ వైపు ప్రజల కోసం పనిచేస్తూ మరోవైపు కుటుంబాన్ని కాపాడుకునే క్రమంలో తీవ్ర ఒత్తిడికి గురవుతారన్నారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేయడం, పోలీసులు కూడా ఆయనకే వత్తాసు పలకడంతో కుంటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పార్టీ నేతలను పంపి ఆయనను కాపాడుకునేందుకు శాయశక్తులా ప్రయత్నించినా సాధ్యం కాలేదన్నారు. పార్టీలో నిబద్ధత కల నాయకుడు, నిఖార్సైన గులాబీ సైనికుడు కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు, వారి పెళ్లిళ్లు , ఇతర సమస్యలు అన్నింటికీ తనదే బాధ్యత అని కెటిఆర్ స్పష్టం చేశారు. కుంటయ్య కుటుంబానికి పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు కుంటయ్యకి జరిగింది రేపు మరొకరికి జరిగే అవకాశం ఉందని, ఈ అరాచకాలను ప్రభుత్వం అదుపు చేయాలన్నారు. ఈ ఆపద సమయంలో కుంటయ్య కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. పెద్దకర్మ జరిగేదాకా పార్టీ జిల్లా నాయకత్వమే అన్ని పనులు దగ్గరుండి చూసుకుంటుందన్నారు.

PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## మిలిటరీకి పూర్తి అధికారాలు అప్పగించిన ఇరాన్ సుప్రీం లీడర్



జూన్ 18 : ఇజ్రాయెల్‌తో యుద్ధ ముప్పు, అమెరికా హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ దేశ మిలిటరీకి పూర్తి అధికారాలు అప్పగించినట్లు తెలిసింది. ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో ఖమేనీ తన కుమారుడు మొజ్తాబాతో సహా కుటుంబ సభ్యులతో టెహ్రాన్‌లోని బంకర్‌కు వెళ్లారని వార్తలు వచ్చాయి.ప్రస్తుతం దేశ పరిపాలన ఇరానియన్ మిలిటరీ సుప్రీం కౌన్సిల్,ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ చేతుల్లో ఉందని తెలుస్తోంది.

## 'రైతు భరోసా'.. రేపు వరకే ఛాన్స్!



జూన్ 18 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న రైతు భరోసా పథకాన్ని మరింత విస్తృతం చేసింది. ఇటీవల భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని నిర్ణయించింది. జూన్ 5 లోపు భూముల రిజిస్ట్రేషన్ పూర్తయిన వారు అర్హులుగా పరిగణించబడతారు. ఈ నిర్ణయం ద్వారా కొత్తగా భూములు పొందిన వర్గాలకు భారీగా లాభం చేకూరనుంది. దరఖాస్తు విధానం మరియు గడువు రైతు భరోసా కోసం అర్హులైన వారు ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు కోసం సంబంధిత ఏఈవో వద్ద రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, బ్యాంక్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ లతో కలిసి హాజరై, పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. అధికారికంగా నమోదు పూర్తయ్యే?టు వారికి పథకం కింద నిధులు అకౌంట్లలో జమ అవుతాయి. ఈ గడువు తరువాత కొత్త దరఖాస్తులు పరిగణలోకి తీసుకునే అవకాశాలు తగ్గే అవకాశం ఉంది.ఇప్పటికే 3,902 కోట్లు జమ ఇప్పటికే రైతు భరోసా పథకం కింద 51.70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,902 కోట్లు జమ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇది రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఆర్థిక స్థిరతను పెంచేందుకు తీసుకున్న కీలక చర్యగా చెబుతున్నారు. భవిష్యత్‌లో కూడా పథకం అమలు పారదర్శకంగా కొనసాగించేందుకు ప్రభుత్వం అవసరమైన మార్గదర్శకాలను రూపొందించనుంది. మరికొద్ది రోజులు మాత్రమే గడువు ఉండటంతో, అర్హులు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి ఉండకూడదు: మోదీ



జూన్ 18, :ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి ఉండకూడదని ప్రధాని మోదీ అన్నారు. జీ7 సదస్సులో ఈ విషయంపై ప్రసంగించారు. 'పహల్గాం ఉగ్రదాడి.. మానవత్వంపై జరిగింది. మానవత్వానికి ఉగ్రవాదం శత్రువు. అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, సుస్థిరత కోసం మా విధానాలు, ఆలోచనలు స్పష్టంగా ఉన్నాయి. ఎవరైనా ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు. కొన్ని దేశాలు ఓ వైపు ఉగ్రవాదాన్ని ఖండిస్తూనే.. మరోవైపు మద్దతు ఇస్తున్నాయి' అని తెలిపారు.

## సిపిఐ నూతన కమిటీ ఎన్నిక. ...



జూన్ 18: మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం 5 ఇంక్లైన్ గ్రామ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన కమిటీని ఎన్నుకొని సిపిఐ జిల్లా సమితి సభ్యులు. మాట్లాడుతూ పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి. బ్యాంకుల ద్వారా పోడు భూములకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు అందించి సాగు చేసుకునే విధంగా సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పేద మధ్యతరగతి రైతులకు పోడు పట్టాలు అందచేయాలని ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్న ఇంకా రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తక్షణమే నిరుపేద రైతు లందరికీ పోడు పట్టాలు ఇచ్చి వారికి బ్యాంకు ద్వారా రుణ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సిపిఐ గ్రామ నూతన కమిటీ ఎన్నిక

జై నేని లక్ష్మి కార్యదర్శిగా పెరుగు శ్యాం కుమార్ సహాయ కార్యదర్శిగా బింగి సురేష్ కోశాధికారిగా ఎన్నిక చేయడం జరిగినది. కౌన్సిల్ సభ్యులుగా జంగాపల్లి చిన్నక్క. పూల వేణి సత్తమ్మ. బోర్లా కుంట దుర్గయ్య. సుంకరి శ్రీలత. సుంకరి భాగ్య. పూల వేణి శ్రీనివాస్. జంగంపల్లి రాజమణి. సోయం గంగక్క. జై నేని అంజలి. సుంకరి ప్రమీలత. ఎన్నుకోవడం జరిగినది.

### విద్యార్థులకు నోట్స్ బుక్స్ ప్లేట్ వాటర్ బాటిల్
## అందజేసిన టీచర్ నాగరాణి



టేక్మాల్ : జూన్ 18 : మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని హరిజన వాడలో స్థానిక టీచర్ నాగరాణి ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్స్,ప్లేట్స్, వాటర్ బాటిల్స్, అందచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, శివరాజ్ సర్,మాజీ ఎంపీపీ స్వప్న,ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శేషు ,బొబ్బిలి సుధాకర్, గణేష్ తదిదరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది..

## కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులు..



జూన్ 18 : మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం నీలయపల్లి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగినది అనంతరం సిపిఐ జిల్లా సమితి సభ్యులు . కొండు బానే ష్ మాట్లాడుతూ సిపిఐ100 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటంలో అనేక ఉద్యమంలో పోరాటాలు కొనసాగించారని భూమి కోసం భుక్తి కోసం అనేక పోరాటాలు కొనసాగించాలని దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటాలు కొనసాగించారని ప్రత్యేక రాష్ట్రాలు విభజన కోసం పనిచేశారని ఆయన అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మంచిర్యాల జిల్లా 4. వ మహాసభలను ఈనెల 21న బహిరంగ సభ 22న ప్రతినిధుల సభ ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు మంచిర్యాల పట్టణానికి వచ్చి ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సిపిఐ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ఎడ్ల గోపాల్ గ్రామ కార్యదర్శిగా. ఊరడి లచ్చన్న సహాయ కార్యదర్శిగా. శ్రీనివాస్ కోశాధికారిగా కౌన్సిల్ సభ్యులుగా. బొంతల భూమయ్య. కోయ పోచన్న. మేడి గణేష్. ఊరడి రవి. విగ్నేష్. రాజేష్. రా మెల్ల లక్ష్మి గార్లను ఎన్నుకోవడం జరిగినది.

### రైతుల పక్షాన మరో పోరాటానికి
## సిద్ధమవుతున్న గులాబీ పార్టీ



జూన్ 18: తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై మరోసారి పోరుకు బీఆర్ఎస్ సిద్ధంమయింది భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కేసీఆర్ సారథ్యంలో త్వరలో బీఆర్ఎస్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించనుంది కాళేశ్వరంపై నిర్లక్ష్యం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలతో పాటు రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో అలసత్వం, ప్రాజెక్టుల నిర్వహణ వైఫల్యంపై ప్రధానంగా చర్చ జరుగనుంది రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడంపైన చర్చ బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి అయిన పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనబెట్టడంతో పాటు 2 పిల్లర్లు కుంగాయన్న సాకుతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను నాయకులకు వివరించనున్నరు కేసీఆర్

# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి




అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు: మతోన్మాదానికి, మతోన్మాద దాడులకి వ్యతిరేకంగా పోరాటం చేయాలనీ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి 4వ మహాసభలను తట్టి అన్నారం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చాడ వెంకట్ రెడ్డి సిపిఐ పార్టీ జెండాని ఆవిష్కరించారు. అనంతరం చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుల, మతాల పేరుతో సామాన్య ప్రజలపై దాడులు చేస్తుందని, హత్యా రాజకీయాలు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు. గుజరాత్ లో నేర చరిత్ర కలిగిన మోడీ, అమిత్ షా లు దేశంలో అదే తరహా పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. నేర చరిత్ర కలిగిన వారు కాబట్టే గుజరాత్ హైకోర్టు రాష్ట్రం నుండి అమిత్ షాను బహిష్కరించిందని గుర్తు చేశారు. దేశంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీలకి సిపిఐ తల్లి పార్టీ అని, పీపుల్స్ వార్ వ్యవస్థాపకులు కొండపల్లి సీతారామయ్య కూడా సిపిఐ పార్టీ నాయకులే అని తెలియజేశారు. భారత దేశంపైన ఇతర దేశాలు దాడి చేస్తే ఈ దేశ పౌరులని రక్షించాల్సిన ఆర్మీ ఈ దేశ పౌరులైన మావోయిస్టులను, అమాయక ఆదివాసీలను పసి పిల్లలతో పాటు పండు ముసలి వాళ్ళని కూడా దారుణంగా అత్యాచారాలు,హత్యలు చేస్తూ ఎన్కౌంటర్ అని కట్టు కథలు చెబుతుందని మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆపరేషన్ కగార్ దాడిని వెంటనే నిలిపివేసి ఆదివాసీ ప్రాంతాల్లో మోహరించిన సైన్యాన్ని వెనక్కి రప్పించి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో నూరు వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అని అన్ని వర్గాల ప్రజల సమస్యల పైన పోరాటం కొనసాగిస్తున్న పార్టీ కూడా సిపిఐ మాత్రమే అని అన్నారు. ఆగష్టు లో రాష్ట్ర మహాసభల అనంతరం పంజాబ్ రాష్ట్రంలో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయటం కోసం తెలంగాణ రాష్ట్రం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరి సింగ్ నాయక్, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ మరియు సిపిఐ నాయకులు కేతారాజు నర్సింహ, నవనీత, అరుణ, మాధవ్ రెడ్డి, వేణు ప్రసాద్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు సకాలంలో చెల్లించాలి

- కలెక్టర్ సి.నారాయణ రెడ్డి




రంగారెడ్డి జిల్లా - ప్రభాత సూర్యుడు : జిల్లా పరిధిలో నిర్మిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని, బేస్మెంట్ 11 వరకు వచ్చిన వెంటనే బిల్లులను చెల్లించాలని సంబంధిత అధికారులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఆదేశించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ, మున్సిపాలిటీలలో పారిశుద్ధ్యం, వన మహోత్సవం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ నారాయణ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 56.33% ఇండ్ల గ్రౌండింగ్ అయ్యాయని, 43% ఇంకా కావలసి ఉందని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. జూన్ 25 వరకు ఎలాంటి ఇండ్లు పెండింగ్ లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అతి బీద కుటుంబం మహిళకు బ్యాంక్ లింక్ రుణాలు మంజూరు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ లెవెల్ పూర్తయిన 15 రోజులలో రెంటల్ లెవెల్ కు వెళ్లే విధంగా పని చేయాలని సూచించారు. ఈనెల 25 లోపు ఇంకా ప్రారంభించని ఇండ్ల జాబితాను రద్దుచేసి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇప్పటి వరకు తక్కువ గ్రౌండ్ చూపించిన మొయినాబాద్, నార్సింగ్ ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల మున్సిపాలిటీల అధికారులను వెంటనే చేయించాలని లేనియెడల తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఇసుకకు సంబంధించి అందుబాటులో ఉన్న ఇసుకను ఎక్కడి నుండైనా తీసుకోవచ్చు అని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామ మున్సిపల్ పరిధిలో ఈనెల 20 నుండి 28 వరకు పారిశుద్ధం పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైన్లు క్లీన్ చేయించి రోడ్లకు ఇరువైపుల పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని తాగునీరు కలుషితం కాకుండా లీకేజీ లేకుండా చూడాలని గ్రామపంచాయతీ మున్సిపల్ లలో అన్ని గుంతలు కల్వర్టులు పూడ్చాలని గ్రామాలలో వీధి దీపాలు లేని ప్రాంతాల్లో కొత్తవి ఏర్పాటు చేయాలని ఈ విషయంపై పెద్ద ఎత్తున స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీన్ని పరిశీలించుటకు జులై 1, 2, 3 తేదీల్లో గ్రామాలకు మున్సిపాలిటీలకు ఆడిట్ టీమ్లు సందర్శించి పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ డ్రైవ్ లో సరిగా పని చేయని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. వన మహోత్సవం పై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు పని చేయాలని సూచించారు. మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని, గుంతలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మొక్కలు నర్సీలలో అందుబాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సంగీత, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి రామారావు, డిపిఓ సురేష్ మోహన్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి కేషురామ్, పిడి హౌసింగ్ హనుమంతు నాయక్, గ్రామీణ అభివృద్ధి శాఖ పిడి శ్రీలత మెప్మా పిడి మల్లీశ్వరి, డిఈఓ సుశీందర్రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### యం. యి. ఎఫ్ యస్సి, ఎస్టీ, బీసీ. పి. ర్. పీస్
## ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులకు సన్మానం



జూన్ 18 నిర్మల్ ఉత్తమ డాక్టర్ అవార్డు ప్రముఖ ఛానల్ అయిన తెలంగాణ సుమన్ టీవీ ఛానల్ గ్రహీతలుగా ఇటీవల స్వీకరించిన బైంసా ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డా. కాశినాథ్ గారు, మరియు ముధోల్ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డా. అనిల్ కుమార్ జాదవ్ గారికి సన్మానం చేసిన తెలంగాణ మాదిగ ఉద్యోగుల ఉపాధ్యక్షులు గాయక్ వాడ్ గంగాధర్ ,, ఎస్సీ ఎస్టీ బీసీ ప్రైవేట్ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ అధ్యక్షులు నమ్మాత్కార్ దిగంబర్ , కమిటీ సభ్యులతో కలిసి సన్మానం చేయడం జరిగింది.. వైద్య రంగంలో ముధోల్ నియోజకవర్గం లో ఎనలేని సేవలు అందిస్తున్నారు. కాబట్టి ప్రముఖ ఛానల్ వారు వారికీ అవార్డు రావడం ముధోల్ సమాజానికి ఎంతో గర్వ కారణంగా భవిస్తున్నాం అని తెలపడం జరిగింది డా. నగేష్, డా. ముత్యం రెడ్డి ఈ కార్యక్రమంలో గోనెకర్ శంకర్ సర్పంచ్ %డ% ఎమ్మార్పీఎస్ ప్రతినిధి, షెల్కె ఆనంద్ ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జాంబ్లెకర్ సంజీవ్ గగాలే గంగాధర్ తెరాస ఏస్సీ సెల్ అధ్యక్షులు బైంసా, బిఎస్ఎస్ టీవీ సీఈఓ కొత్తూరు శంకర్ ,మో హన్, కుబీర్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు భూమేష్ తదితరులు పాల్గొన్నారు

## బ్రిటన్ మాజీ ప్రధానితో భేటీ కానున్న రేవంత్ రెడ్డి...

### రెండు రోజుల పాటు ఢిల్లీలో బిజీగా గడపనున్న సీఎం
### పెట్టుబడులే లక్ష్యంగా టోనీ బ్లెయిర్ తో చర్చలు




జూన్ 18: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి దేశ రాజధాని ఢిల్లీ పర్యటనకు వెళుతున్నారు. బుధవారం ఆయన హైదరాబాద్ నుంచి ఢిల్లీకి బయలుదేరగా ఈ పర్యటన రెండు రోజుల పాటు కొనసాగనుంది. పర్యటనలో భాగంగా ఆయన పలు కీలక సమావేశాల్లో పాల్గొంటారని తెలుస్తోంది.

ఇంగ్లండ్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్‌తో రేపు రేవంత్ సమావేశం కానున్నారు. ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంపై చర్చించనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. టోనీ బ్లెయిర్ ప్రస్తుతం 'టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ చేంజ్ (టీబీఐ)' అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థను నడుపుతున్నారు. ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటోంది. ఈ నేపథ్యంలో, టీబీఐ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి అందగల సహకారం, పెట్టుబడుల అవకాశాలపై రేవంత్ రెడ్డి చర్చలు జరిపే వీలుంది. ఈ ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలతో కూడా సమావేశం అవుతారని తెలుస్తోంది. పార్టీలో ఇంకా భర్తీ కాకుండా పెండింగ్‌లో ఉన్న పదవులు, నామినేటెడ్ పోస్టుల భర్తీ వంటి కీలకమైన సంస్థాగత అంశాలపై కాంగ్రెస్ అధిష్ఠానంతో ఆయన చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వీటితో పాటు, పలువురు కేంద్ర మంత్రులను కూడా కలిసి, రాష్ట్రానికి సంబంధించిన వివిధ అభివృద్ధి అంశాలపై వినతిపత్రాలు సమర్పించి, చర్చించే వీలుందని సమాచారం. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి గత ఏడాదిన్నర కాలంలో పలుమార్లు ఢిల్లీలో పర్యటించారు. ఆయా సందర్భాల్లో పార్టీ పెద్దలతోనూ, కేంద్ర మంత్రులతోనూ సమావేశమై రాష్ట్ర ప్రయోజనాలు, పార్టీ వ్యవహారాలపై చర్చలు జరుపుతూ వచ్చారు. ఈ ప్రస్తుత పర్యటన కూడా రాష్ట్రానికి, పార్టీకి సంబంధించిన కీలక అంశాలపై జరగనుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

## శతాధిక వృద్ధురాలు మృతి



చిలుకూరు (ప్రభాత సూర్యుడు): చిలుకూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తమ్మనబోయిన శంకర్ మాతృమూర్తి శతాధిక వృద్ధురాలు తమ్మనబోయిన వెంకమ్మ (105) బుధవారం మృతి చెందారు. ఈమెకు ఐదుగురు కుమారులు ఆరుగురు కుమార్తెలు ఉన్నారు. వీరందరి సంతానం కలిపి 60 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా గడిపిన వెంకమ్మ జీవనం కొనసాగించినంతవరకు తరపనులు తానే చేసుకుంటున్నట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. ఇప్పటివరకు దీర్ఘకాల వ్యాధుల భారీన పడకుండా ఆరోగ్యంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఆమె మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, గ్రామస్తులు సంతాపం తెలిపారు.

### ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా
## ఉంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత

- కమీషనర్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి




అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలందరు తమ ఇంటి పరిసర ప్రాంతలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కమీషనర్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. రోడ్లకు ఇరువైపుల పెరిగిని పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించారు. నీటీ ట్యాంకులు, మురుగు కాల్వలను, ఇతర అపరిశభ్ర ప్రదేశాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. వర్షాలొస్తున్న నేపథ్యంలో తమ తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యత అని అన్నారు.

## బిఎస్పీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా గ్యార మల్లేష్




అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు: బహుజన సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా అబ్దుల్లాపూర్ మెట్ మండలం గౌరెల్లి గ్రామానికి చెందిన గ్యార మల్లేష్ నియమితులయ్యారు. ఈ మేరకు బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లింగంపల్లి యాదగిరి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు చేతుల మీదుగా బుధవారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గ్యార మల్లేష్ మాట్లాడుతూ.. అన్నా నియామకానికి తోడ్పడిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. భారత రాజ్యాంగ రక్షణ కోసం, బహుజన రాజ్యాధికార సాధనకై, అదేవిధంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిలు దొడ్డి శ్రీనివాస్, బండారు రవికుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో నుంచి పుట్టిన ప్రజాదరణ పొందిన నాయకుడు కోలా ఆనంద్

## పార్టీలకు అతీతంగా కోలా ఆనంద్ కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

## గ్రామ గ్రామాన తమ అభిమాన నాయకుడు జన్మదిన వేడుకలు

## పలు సేవా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు

## నిండు నూరేళ్ళు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్ష



స్టేట్ బ్యూరో చీఫ్ అమరావతి **(అరుణ ప్రభ న్యూస్):** ప్రజల హృదయాల్లో నుంచి పుట్టిన ప్రజాదరణ పొందిన నాయకుడు నిరంతరం ప్రజల శ్రేయస్సే ముఖ్యం అని భావించి పనిచేస్తున్న సేవామూర్తి అందరివాడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కు ముందుగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువత ప్రజలందరూ కలసి మెలసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాజకీయ చరిత్రలో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడు మన కోలా ఆనంద్ అందంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ నెల 20వ తేదీన తమ అభిమాన నాయకుడు పేదల పాలిట పెన్నిధి అందరివాడు కోలా ఆనంద్ జన్మదిన సందర్భంగా ముందుగా గ్రామగ్రామాన అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా వర్గ విభేదాలకు తావులేకుండా అందరూ ఐక్యతతో తమ అభిమాన నాయకుడు కోలా ఆనంద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించి పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన చేస్తున్న ప్రజాదరణ



పొందిన నాయకుడు కోలా ఆనంద్ గారు నిండు నూరేళ్ళు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ వారికి శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి అనుగ్రహం విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ కాళహస్తీశ్వర స్వామి అనుగ్రహం ఆశీస్సులతో చల్లగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఉన్న బిజెపి నాయకులు టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువత అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజా సంఘాల నాయకులు కార్మికులు కర్షకులు రైతులు ప్రజలందరూ తమ అభిమాన నాయకుడు కోలా ఆనంద్ కు ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.



పొయ్య కొత్తూరు లో కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు

తమ అభిమాన నాయకుడు పేదల జీవితాల్లో వెలుగులు నింపిన సేవామూర్తి ప్రజాసేవకుడు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కు ముందుగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కోలా ఆనంద్ యొక్క పుట్టినరోజు సందర్భంగా!! బుదవారం తొట్టంబేడు మండలం,పొయ్య కొత్తూరు గ్రామము నందు ,రవి ఆచ్చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమంలో కోలా ఆనంద్ పాల్గొన్నారు

పొయ్య కొత్తూరు గ్రామం నందు ప్రజలకు అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నందు కోలా ఆనంద్ పాల్గొని నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్డీయే కూటమి నాయకులకు, కార్యకర్తలకు గ్రామ ప్రజలకు, యువతకు మహిళలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి కోలా ఆనంద్ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

ఇలగనూరు లో కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు

ప్రజల కోసం ప్రగతి కోసం నిరంతరం కృషి చేసిన చేస్తున్న ప్రజాదరణ పొందిన నాయకుడు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కు ముందుగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 20వ తేదీన కోలా ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా!! బుదవారం తొట్టంబేడు మండలం,ఇలగనూరు గ్రామము నందు,దక్కిలి శివ, కనపర్ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమంలో కోలా ఆనంద్ పాల్గొన్నారు.

ఇలాగనూరు గ్రామం నందు ప్రజలకు అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నందు పాల్గొని నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్డీయే కూటమి నాయకులకు, గ్రామ ప్రజలకు, అభిమానులకు ప్రతి ఒక్కరికి కోలా ఆనంద్ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.



చియ్యవరం లో కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రజా సేవకుడు కోలా ఆనంద్ గారికి ముందుగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 20వ తేదీన తమ అభిమాన నాయకుడు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ యొక్క పుట్టినరోజు సందర్భంగా!! బుదవారం తొట్టంబేడు మండలం,చియ్యవరం గ్రామము నందు,బిజెపి నాయకులు రాజనాల్, శంకర్, సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమంలో పాల్గొని!!. చియ్యవరం గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు, పెన్స్ ఇవ్వడం జరిగింది. అనంతరం గ్రామస్తులు ఏర్పాటుచేసిన ప్రదేశంలో మొక్కలు నాటి,సచివాలయం సిబ్బందితో కలిసి మోడీ గారి చిత్రపటాన్ని పెట్టడం జరిగింది ఈ కార్యక్రమం నందు పాల్గొని నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్డీయే కూటమి నాయకులకు, గ్రామ ప్రజలకు, నా అభిమానులకు ప్రతి ఒక్కరికి కోలా ఆనంద్ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

చిలకవారికండ్రిక లో కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు

నిరంతరం ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం ప్రగతి కోసం పనిచేసిన చేస్తున్న ప్రజాదరణ పొందిన నాయకుడు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ గారి ఈ నెల 20వ తేదీన పుట్టినరోజు సందర్భంగా!! బుదవారం ఉదయం తొట్టంబేడు మండలం,చిలకవారి కండ్రిగ గ్రామము . నందు,బిజెపి నాయకులు మనోహర్, జ్ఞానేశ్వర్, సుబ్బు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమంలో కోలా ఆనంద్ పాల్గొన్నారు. చిలకవారి కండ్రిగ గ్రామం నందు విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు,పెన్స్ ఇవ్వడం జరిగింది, అనంతరం నాయకులు అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కోలా ఆనంద్ కట్ చేయడం జరిగింది. ముందుగా తమ అభిమాన నాయకుడు కోలా ఆనంద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం నందు పాల్గొని నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్డీయే కూటమి నాయకులకు, గ్రామ ప్రజలకు, నా అభిమానులకు ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదములు అని బిజెపి



రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ తెలిపారు.

ముచ్చిఓలు గ్రామం నందు కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు

ప్రజా సంక్షేమం కోరే ప్రజా సేవకుడు నిత్య శ్రామికుడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఈ నెల 20వ తేదీన పుట్టినరోజు సందర్భంగా!! బుదవారం ఉదయం శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని ముచ్చివోలు గ్రామం నందు రూరల్ మండల అధ్యక్షుడు వెంకటేష్, యుగంధర్, నరేంద్ర, కునాటి నాగరాజు, పుల్లయ్య నాయుడు, ధర్మయ్య యాదవ్, ముఖ్య నాయకులు అభిమానులు ముందుగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమంలో కోలా ఆనంద్ పాల్గొన్నారు. ముచ్చివోలు గ్రామ నందు ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు, పుస్తకాలు, పెన్స్ కోలా ఆనంద్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు పాల్గొని నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్డీయే కూటమి నాయకులకు, గ్రామ ప్రజలకు, నా అభిమానులకు ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదములుతెలిపారు. కోలా ఆనంద్ నిండు నూరేళ్ళు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ వంతెనను పూర్తి చేయండి



విశాఖపట్నం (అరుణ ప్రభ న్యూస్): సర్దార్ వల్లభాయ్ పటేల్ వంతెనను త్వరితగతిన పూర్తి చేయాలని ఎ.ఐ.డి.ఈ.ఎఫ్ అనుబంధ సంస్థ ఈ.ఎన్ సి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సబ్బం కిరణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం పోర్ట్ చైర్మన్ కు వినతి పత్రం పి.ఎస్.ద్వారా అందజేశారు. ఇటీవలే నేవీ వైద్య ఉద్యోగులు ప్రమాదానికి గురై మృతి చెందారన్నారు.తరచు ప్రమాదాలకు గురై ఉద్యోగులు మృత్యువాత పడుతున్నారు. రెండు రోజులు తేడాలో నలుగురు ప్రమాదానికి గురై ప్రాణాలు విడిచారు. ఐఎన్ఎస్ డేగ, మారుతి జంక్షన్ మీదుగా కాన్వెంట్ వైపు ప్రయాణించాలంటే నేవల్ డాక్ యార్డ్,ఈస్ట్రన్ నేవల్ కమాండ్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. రోడ్డుపై భారీ వాహన లారీలు రోడ్డు పై నిలుపుతున్నారు. ఆ మార్గం సల్ఫర్, బొగ్గు యూరియా వంటి రసాయన పదార్థాలు రోడ్డుపై పడడం మూలంగా టూ వీలర్ వాహనాల స్కిడ్ అవుతున్నాయి. ఆ కారణంగా ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నారు. ఉద్యోగ కార్మికుల ఆందోళన చెందడంతో ఈ.ఎన్.సి. ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు బృందం పోర్టు చైర్మన్ టు పీ.ఎస్.బి. విద్యాసాగర్ ఆయన ఛాంబర్ లో కలిసి వినతిపత్రం అందజేసే సమస్యను వివరించారు. వంతెన పూర్తి కాకపోవడం మూలంగా 10 కిలోమీటర్ అదనంగా ఉద్యోగుల ప్రయాణిస్తున్నారు అని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.వెంకటేష్,పి. చరణ్ తేజ్, పి.సుధాకర్,పి. నాగేంద్ర పాల్గొన్నారు.

## డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు

### డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ సేవలు మరింత విస్తృతం చేస్తాం

### 136 మంది విద్యార్థులు పదోతరగతి పూర్తి చేశారు

### డీఐఎఫ్ వ్యవస్థాపకులు బొమ్మిరెడ్డి సురేంద్ర రెడ్డి



గూడూరు**(అరుణ ప్రభ న్యూస్):** డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ తరపున పట్టణంలోని వివిధ ప్రయివేటు స్కూళ్లలో 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ ఏడాది అద్భుతమైన ఫలితాలను సాధించారని ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి అన్నారు. బుధవారం గూడూరు సొసైటీలోని ఆయన నివాసంలో పది ఉత్తీర్ణులైన విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. విద్యార్థుల కుటుంబ స్థితిగతులను తల్లిదండ్రులను వేర్వేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. 2008లో పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ ను స్థాపించామన్నారు. ఫౌండేషన్ విద్యార్థుల ఫీజు ఖర్చులతో పాటు పుస్తకాలు, యూనిఫాం అందిస్తోందన్నారు. 2వ తరగతి నుంచి 10వ తరగతి వరకు నిరుపేద పిల్లలను చదివిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 136 మంది విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేశారని తెలిపారు. ఈ ఏడాది విద్యార్థులు పదో తరగతిలో అద్భుతమైన ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ విద్యార్థులు 85 శాతం నుండి 97 శాతం వరకు మార్కులు సాధించారని తెలిపారు. ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతం చేస్తామని ప్రకటించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ తమ విద్యార్థులకు ఒక అద్భుతమైన వరం అన్నారు. ప్రయివేటు పాఠశాలల్లో చదివించే స్థోమత లేక ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివిస్తున్న క్రమంలో నిరుపేద విద్యార్థుల చదువులకు మేమున్నామంటూ ముందుకొచ్చి ప్రయివేటు పాఠశాలల్లో చదివించారని తెలిపారు. అన్నదానం, రక్తదానం కంటే విలువైన దానం విద్యాదానమన్నారు. డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ కు రుణపడ్డామన్నారు. ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, రోటరీ ఫాస్ట్ గవర్నర్ బొమ్మిరెడ్డి సురేంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పదోతరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శీ కృష్ణ సేవా సమితి సేవలు అభినందనీయం



(స్వామి) గూడూరు (అరుణ ప్రభ న్యూస్): తిరుపతి జిల్లా గూడూరు శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతమ్ తో గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహం లోని 35 మంది నిరాశ్రయలకు నెలలో వక రోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించడం జరిగింది. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ మీరందరూ వృద్ధులు కనుక మీ మనసులను ప్రశాంతంగా ఉంచుకొని ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని మీ జీవితాన్ని ఆనందంగా గడపాలని , అదేవిధంగా నేను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు , నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి కృష్ణయ్య , బండి వనమ్మ గారి దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ %๘% బేకరీ మరియు వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ మరియు కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు


## తల్లికి వందనం -మున్సిపల్ కార్మికులందరికీ వర్తింప చేయాలి

### .ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు డిమాండ్



గూడూరు - (అరుణ ప్రభ న్యూస్ ): తల్లికి వందనం పథకం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్,పారిశుద్ధ్య, కార్మికులందరికీ వర్తింపజేయాలని, రాష్ట్ర,జిల్లా కమిటీ లు ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం గూడూరు మున్సిపల్ కార్యాలయం ముందు ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం గూడూరు పట్టణ కార్యదర్శి ధారాకోటేశ్వరరావు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తల్లికి వందనం సంబంధించి న జీవో లో స్పష్టంగా ఆదాయపరిమితితో సంబంధం లేకుండా ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులందరికీ తల్లికి వందనం అమలు చేస్తామని చెప్పడం జరిగిందని, ఈనెల 12వ తేదీ తల్లికి వందనం ప్రకటించడం జరిగిందని 15,000 వేస్తామని, ఇచ్చిన హామీ పక్కన పెట్టి 13,000 వేల రూపాయలు వేయటం ఏమని వారు ప్రశ్నించడం జరిగింది. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు చేసే సేవలు పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నారు, ప్రజారోగ్యాన్ని కాపాడుతున్నారన్నారు. పట్టణాలను పరిశుభ్రం చేస్తున్నారు. ప్రజల అవసరాలను వెంటనే తీరుస్తున్నారు కాబట్టి వీళ్ళకి ఎటువంటి షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగిస్తూ ఉన్నారని, అందులో భాగంగా రేపు 19వ తేదీ బైకు ర్యాలీకి పిలుపు ఇవ్వడం జరిగిందని, 23వ తేదీ ఆయా కలెక్టరేట్ల వద్ద జరగనున్న కార్యక్రమాలను జయప్రదం చేయాలని, తల్లికి వందనం, సంక్షేమ పథకాలు, మరియు అనారోగ్యంతో ఉన్న చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అమలు కు పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం గూడూరు మున్సిపల్ కమిషనర్ ఏ.వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గూడూరు మున్సిపల్ సంఘం గౌరవాధ్యక్షులు జోగి.శివకుమార్, గూడూరు పట్టణ సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య,కె.వి.పి.ఎస్ అడపాల ప్రసాద్, ఏంబేటి చంద్రయ్య,ము మున్సిపల్ కమిటీ సభ్యులు భూలోక మురళి, గూడూరు మణి, డి.మణెమ్మ, కె. నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో బీటీ రోడ్ నిర్మాణానికి భూమిపూజ



ధర్మవరం, జూన్ 18 (అరుణ ప్రభ న్యూస్): ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలను అందించేందుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో నూతనంగా నిర్మించబోయే బ్లాక్‌టాప్ (బీటీ) రోడ్ పనులకు బుధవారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు వైద్య సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఆసుపత్రిలో రోజుకు వేలాది మంది రోగులు వస్తుండగా, రోడ్డు సదుపాయం వర్షాకాలంలో అత్యంత దయనీయ స్థితిలో ఉండటం వల్ల రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు, మంత్రి వెంటనే స్పందించి బీటీ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ఆసుపత్రి పరిసరాల్లో తగిన రహదారి సౌకర్యం ఉండకపోవడం వల్ల ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకే ఈ రోడ్డు నిర్మాణం చేపట్టబడుతోంది. మంత్రి మార్గదర్శకతలో ధర్మవరం ప్రభుత్వాసుపత్రిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా అమలు చేయనున్నామని పేర్కొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది, ప్రభుత్వానికి, మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ధర్మవరం ప్రజల ఆరోగ్య భద్రత కోసం తీసుకుంటున్న ఈ చర్యలు ప్రజల నుండి ప్రశంసలు పొందుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి, వైద్య సిబ్బంది, బిల్లే శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.


## ధర్మవరం పట్టణంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాదయాత్ర

### ప్రతి గడపకు ప్రభుత్వం - ప్రతి వ్యక్తికి అభివృద్ధి అనే లక్ష్యంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాదయాత్ర



ధర్మవరం, జూన్ 18 (అరుణ ప్రభ న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది నిండుతున్న సందర్భంగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోసారి ధర్మవరం పట్టణ ప్రజల మధ్యకు నడక ద్వారా రావాలని నిర్ణయించారు. ఈ నెల 22, 23 తేదీల్లో ఆయన ధర్మవరం పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో విస్తృత పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు నేతృత్వంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్డీఏ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాదయాత్రకు సంబంధించిన కార్యాచరణపై చర్చించబడింది. ఈ పాదయాత్ర ప్రధానంగా పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, మౌలిక వసతుల లోపాలు, శుభ్రత, రోడ్లు, మురుగు కాల్వలు, డ్రైనేజీ, మెడికల్ సదుపాయాలు తదితర అంశాలను స్వయంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ఉంటుంది. అలాగే గత సంవత్సరం కాలంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకోవడం, వారి అవసరాలను గ్రహించడం, తద్వారా రాబోయే రోజుల్లో మరింత సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగేందుకు మార్గరేఖలు రూపొందించడం ఈ పాదయాత్ర ఉద్దేశమని హరీష్ బాబు తెలిపారు. పట్టణంలోని ప్రతీ వీధిని సందర్శిస్తూ, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ, సమస్యలు విని వెంటనే స్పందించే తత్వాన్ని ప్రతిబింబించేలా ఈ పాదయాత్ర జరుగునుందని పేర్కొన్నారు. ఇది ఒకటి కేవలం పాదయాత్ర మాత్రమే కాకుండా, ప్రజల పాలనలో భాగస్వామ్యం కలిగే ప్రజా సంభాషణ వేదికగా మారనుంది. ప్రతి గడపకు ప్రభుత్వం %-% ప్రతి వ్యక్తికి అభివృద్ధి అనే లక్ష్యంతో జరగనున్న ఈ పాదయాత్రకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ముఖ్యంగా పట్టణ ప్రజలు విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా హరీష్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు, నాయకులు, బిజెపి మోర్చా నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2027 ఫిబ్రవరి నెలలో జమిలి ఎన్నికలు : ప్రహ్లాద్ జోషి



న్యూ ఢిల్లీ: భారతదేశం మొత్తం ఒకేసారి 2027 ఫిబ్రవరిలో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు (జమిలీ) నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం అవుతుంది. జమిలీ ఎన్నికలకు మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ గారి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు.కమిటీ కూడా పూర్తీ స్థాయిలో పరిశీలన జరిపి తన నివేదికను కేంద్ర ప్రభుత్వంకు అందజేసింది. జమిలి ఎన్నికలు జరగాలి అంటే రాజ్యాంగంలో 5 ఆర్టికల్స్(ఆర్టికల్ 83,85,172,174,356) లు రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా చెయ్యాలని సూచించింది.ఈ బిల్లు ఆక్సెప్ట్ అవ్వాలి అంటే లోక్ సభ,రాజ్య సభ లో 67% మంది సపోర్ట్ చెయ్యాలి.14 రాష్ట్రాలు అసెంబ్లీ లు సపోర్ట్ చెయ్యాలి. అలా మద్దతు ఇస్తే బిల్లు రాజ్యాంగ పరిధిలోకి వస్తుంది.ఈ బిల్లు 2024 ఈ శీతాకాల సమావేశాల్లోనే పార్లమె%శీ%టులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది.ఈ బిల్లుకు పార్లమెంట్ లో మద్దతు లభిస్తే 2027 ఫిబ్రవరిలో ఉత్తర ప్రదేశ్ ఎన్నికలతో పాటు దేశం మొత్తం అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు నిర్వహిస్తుంది. ఈ ఎన్నికలు జరిగిన 100 రోజుల తర్వాత మున్సిపల్, గ్రామ పంచాయితి ఎన్నికలు నిర్వహిస్తుంది. దేశం మొత్తం పరిపాలన సౌలభ్యం కొరకు ఈ జమిలి ఎన్నికలు జరపనున్నట్లు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.

## యోగాంధ్ర 2025: సింహాచలంలో యోగ సాధనతో ఆధ్యాత్మిక ఉత్తేజం - ఎంపీ శ్రీభరత్

### యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని కోరిన ఎంపీ



విశాఖపట్నం, జూన్ 18(అరుణ ప్రభ న్యూస్): యోగా కేవలం ఆధ్యాత్మిక జాగృతికి సాధనం మాత్రమే కాదు, మానసిక, శారీరక శక్తిని పెంచే అద్భుత ప్రక్రియ అని ఎంపీ శ్రీభరత్ అభిప్రాయపడ్డారు. శ్రీ వరాహ నరసింహ స్వామి పుణ్యస్థలంలో బుధవారం ఉదయం జరిగిన ఈ యోగా కార్యక్రమం పాల్గొన్నవారికి ప్రత్యేక అనుభూతిని అందించింది. ఈ సందర్భంగా, ఈ నెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ తప్పక పాల్గొని, యోగా సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం యోగా పట్ల అవగాహన పెంచడంతో పాటు, ఆధ్యాత్మిక, శారీరక సమతుల్యతను సాధించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది అని ఎంపీ శ్రీభరత్ అభిప్రాయపడ్డారు..

### ప్రపంచానికి ప్రధాని నరేంద్ర మోడీ
# అందించిన గొప్ప వరం యోగా
#### యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం.. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్




స్టేట్ బ్యూరో చీఫ్ అమరావతి : ప్రపంచానికి భారత దేశం తరపున మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు అందించిన గొప్ప వరం యోగా అని యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ తెలిపారు. బుదవారం ఉదయం శ్రీ కాళహస్తిలో యోగా ను ప్రారంభించారు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పాల్గొన్నారు.బుదవారం ఉదయం శ్రీకాళహస్తి పట్టణం వాయులింగేశ్వరునీ సన్నిధిలో రాయలవారి గాలిగోపురం వద్ద నిర్వహించిన యోగ సాధనలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ గారు, జాయింట్ కలెక్టర్ గారు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాపి రెడ్డి గారితో కలిసి కోలా ఆనంద్ పాల్గొనడం జరిగింది . "ఈ కార్యక్రమంలో వందలాదిగా తరలివచ్చిన ప్రజలు, అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, విద్యార్థులతో కలసి ఆసనాలు వేశాను. లిప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా. యోగాతో మానసిక ఆందోళన, ఒత్తిడి, దిగులు వంటివి దూరమవుతాయి. శారీరక రుగ్మతలు తొలగిపోతాయి. ప్రతి ఒక్కరి శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే సమాజం, దేశం ఆరోగ్యంగా ఉన్నట్లే అని కోలా ఆనంద్ తెలిపారు ప్రస్తుతం 177 దేశాలు యోగాను ఆచరిస్తుండడం భారతీయులుగా మనందరికీ గర్వకారణం. ఈ నెల 21 విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రధాని మోదీ గారు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలనీ బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పిలుపునిచ్చారు.




# పేదల పాలిట పెద్దన్న "వాసుపల్లి"
#### తల్లికి వందనం బాధితురాలికి రూ. 5000 సాయం
#### పేదవారి పథకాల కోత పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్



: పేదల కష్టాలు పాలుపంచుకుని మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి దక్షిణ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పేదల పాలిట పెద్దన్నగా నిలుస్తున్నారు. ఔట్సోర్సింగ్ కారణంగా తల్లికి వందనం పథకం పొందని గ్రంధి గౌరీ ఆమె పిల్లల పాఠశాల ఫీజుకు సహాయానికి వాసుపల్లిని అర్జించింది. విద్య కోసం అంటే వెనక ముందు చూడకుండా సహాయమందించే వాసుపల్లి గణేష్ కుమార్ ఆశీలమెట్ట కార్యాలయంలో బుధవారం సొంత నిధులతో రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కనీసం కుటుంబం గడవని 12 వేలు రూపాయలు నెల జీతానికి పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పథకాలు నిలిపివేయడం సమంజసం కాదన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు అందక మధ్యతరగతి, పేదవాళ్లకు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారు-. పెరిగిన పుస్తకాలు, ఫీజులు, యూనిఫాంలు, బెల్టులు, తల్లిదండ్రులకు గుదిబండల మారిందన్నారు. నాడు జగన్మోహన్ రెడ్డి అర్హులందరికీ అమ్మవడి అందించడంతోపాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన అన్ని వసతులు యూనిఫాంలు, లాప్టాప్ లు కూడా అందించారన్నారు. చంద్రబాబు అమలు కాని హామీలు ఇచ్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు తగిన గుణపాఠం చెప్పక ముందే నిజంగా కాపు రక్తమే ఉంటే పవన్ కళ్యాణ్ స్పందించి టిడిపి నుండి బయటకు వచ్చి ప్రజల తరపున పోరాటం చేయాలని వాసుపల్లి గణేష్ కుమార్ హితవు పలికారు. కార్యక్రమంలో...జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్, జిల్లా %=×% ప్రెసిడెంట్ వడ్డది దిలీప్,జిల్లా %ు౨% సెల్ వైస్ ప్రెసిడెంట్ కోన శంకర్,సౌత్ %ు౨% సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్, సౌత్ యూత్ ప్రెసిడెంట్ తాడి రవితేజ 30వ వార్డ్ ప్రెసిడెంట్ దస్మాంతుల మాణిక్యాల రావు,33వ వార్డ్ ప్రెసిడెంట్ మూతబత్తుల రమేష్,39 వవార్డ్ ముజీబ్ ఖాన్, 42 వ వార్డ్ భీశెట్టి ప్రసాద్, సాగర్, సత్య,రామరాజు, చింతూకాయల వాసు తదితరులు పాల్గొన్నారు

### దక్షిణ నియోజకవర్గం నుంచి యోగాంధ్ర
## కార్యక్రమంలో రికార్డు స్థాయిలో పాల్గొనాలి
-ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు



:ఈనెల 21వ తేదీన జరిగే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మున్సిపల్ స్టేడియం వద్ద 35 వ వార్డు కూటమి శ్రేణులు తో మరియు జోనల్ కార్యాలయంలో సచివాలయం సిబ్బంది మరియు సి ఓ లు తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. దక్షిణ నియోజకవర్గం నుంచి యోగాంధ్ర కార్యక్రమంలో రికార్డు స్థాయిలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి యోగ మేట్ తోపాటు



వాటర్ బాటిల్, తినే పదార్థాలు అందజేస్తామని అన్నారు. సచివాలయం పరిధిలో కార్యక్రమంలో పాల్గొనే వారిని బాక్స్ వరకు , వారి కేటాయించిన స్థానంలోకి తీసుకెళ్లే వరకు ఇంచార్జి తో పాటు ఆర్.పి, సచివాలయం సిబ్బంది పూర్తి బాధ్యత తీసుకోవాలని తెలిపారు. చరిత్రలో అపూర్వఘట్టంగా 21 వ తేదీ మిగిలి పోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు అన్నారు. యోగాంధ్ర లో పాల్గొనే వారికి ఎటువంటి అసౌకర్యం కలిగిన ఇన్చార్జీలకు మరియు సిబ్బందిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జోనల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రజలు ఏదైనా సమస్యలపై సచివాలయానికి వస్తున్నప్పుడు వారికి సహకరించి వారి సమస్యను పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని మరియు జవాబుదారిగా ఉండాలని అన్నారు. నియోజకవర్గంలో 100 గజాలలోపు ఇల్లు కట్టుకునే వారికి ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకూడదని మరొకసారి గుర్తు చేశారు . యోగాంధ్ర కార్యక్రమం అనంతరం నియోజకవర్గంలో ప్రతి వార్డులను పర్యటించి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మరొకసారి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ సుధాకర్ గారు, బిజెపి పెద్దలు విజయానంద రెడ్డి గారు, జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి గారు ,కార్పొరేటర్ విల్లూరు భాస్కరరావు, మాజీ కార్పొరేటర్ ఉమా గారు, జనసేన పార్టీ నాయకులు సతీష్ గారు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు గారు, ఏపీడి పద్మ గారు, ప్రభుత్వ సిబ్బంది, 35 వార్డు టిడిపి , జనసేన , బిజెపి,నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




( స్వామి) గూడూరు : గూడూరు పట్టణంలోని ఎస్ఎంజి ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా జరిగింది. 1963 - 68 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులందరూ ఒకచోటకు చేరి తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పట్లో తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయురాలు నవమణి టీచర్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంజి పాఠశాల పూర్వ విద్యార్థిని పట్టణ ప్రముఖ వైద్యురాలు డాక్టర్ రోహిణి, డాక్టర్ రవి, రిటైర్డ్ ఎస్పై దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్
డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్

ప్రయాణికుల భద్రత, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయి

జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

31 లక్షల రూపాయల విలువ చేసే 120 సీసీ కెమెరాలు అందజేసిన మెజర్స్ జెమినీ ఎడిబుల్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్,హైదరాబాద్



తిరుపతి, జూన్ 18 : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు.బుదవారం సాయంత్రం స్థానిక అలిపిరి పోలీస్ స్టేషన్ సమీపంలోని హోటల్ కేబీఆర్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తిరుపతి లాంటి జిల్లాలో పోలీసింగ్ సాహసంతో కూడుకున్నదన్నారు. తిరుపతి సిటీలో 4.50 లక్షల జనాభాతో పాటు సుమారు ఒకటిన్నర లక్షల బయట ప్రాంత జనాభా ఉంటారన్నారు. మొత్తం ఆరు లక్షల మంది జనాభాను నియంత్రించాలంటే సాంకేతికతను ఉపయోగించుకోవాల్సి ఉందన్నారు. అందులో భాగంగానే నేడు మేజర్స్ జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ వారు సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా 31 లక్షల రూపాయలు విలువ చేసే 120 అధునాతన టెక్నాలజీతో కూడిన కెమెరాలను పోలీస్ శాఖకు అందించడం శుభసూచకం అన్నారు. ఇందుకు నిధులు అందించిన ఫ్రీడమ్ ఆయిల్ సంస్థకు ఆయన అభినందనలు తెలియజేశారు. రియల్ టైం పోలీసింగ్, రియల్ టైం క్రైమ్ కంట్రోల్ అంశంలో సాంకేతికతను ఉపయోగించి చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం తెలియజేస్తూ ఉంటారన్నారు. అట్టి సాంకేతికతను పోలీస్ శాఖ ఉపయోగించుకొని క్లిష్టతరమైన క్రైమ్ లను సీసీ కెమెరాల సహాయంతో ఛేదించడం, నిందితులను గుర్తించడం జరిగిందన్నారు. ప్రజలకు శాంతి భద్రతలు కల్పించడంలో పోలీస్ శాఖ అహర్నిశలు కష్టపడుతూ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సీసీటీవీలు ఏర్పాటు చేయడం వల్ల పోలీస్ వారు గమనిస్తూ ఉంటారన్న దృష్టితో నేరాలు తగ్గే అవకాశం ఉందన్నారు. గతంలో కూడా మానవ వనరులను తక్కువగా ఉపయోగించుకునేలా రాత్రి సమయాల్లో తిరుపతి నగరంలో డ్రోన్ ద్వారా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టే చర్యలు పోలీస్ శాఖ చేసిందన్నారు. పోలీస్ శాఖకు అన్నివేళలా సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉంటామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ప్రయాణికుల భద్రత, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయి

జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు




ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జీవకోనలోని 40 ప్రాంతాలలో 31 లక్షల రూపాయల విలువ చేసే120 అధునాతన సాంకేతికతో కూడిన సీసీ కెమెరాలను జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్లాట్స్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందుకు ఆ సంస్థకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. వీరితో పాటు ఈ కెమెరాల ఏర్పాటుకు తోడ్పాటు అందించిన తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ ఎస్ అయ్యప్ప కు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలంటే అసాంఘిక శక్తుల కాళ్లకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నేర నియంత్రణతో పాటు, నేరాలు జరిగినప్పుడు వాటిని కనిపెట్టడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకంగా మారుతాయన్నారు. జీవకోన లాంటి ప్రాంతంలో చీమ చిటుక్కుటమన్న సమాచారం తెలిసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే ఆకతాయిల నుండి ఈ సీసీ కెమెరాలు కాపాడుకోవాల్సిన బాధ్యత స్థానిక ప్రజల పైనే ఉందన్నారు. అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి వెంటనే పోలీస్ నెంబర్ 112 కు సమాచారం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. పోలీసు, రెవెన్యూ వ్యవస్థలు అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామన్నారు. తాము చేసే ప్రతి కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ని తాము ఆహ్వానించామని, తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా గతంలో డ్రోన్ కెమెరాలను, సోలార్ ఆధారిత కెమెరాలను తమ శాఖకు అందించడంలో జిల్లా కలెక్టర్ యొక్క పాత్ర ఎంతో ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. చాలా తక్కువ వ్యవధిలో ఈ ప్రక్రియను కార్యరూపం దాల్చడంలో సహకరించిన జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ఇండియా లిమిటెడ్ (ఫ్రీడమ్ ఆయిల్), హైదరాబాద్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ పి చంద్రశేఖర్ రెడ్డి కి జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ఇండియా లిమిటెడ్ (ఫ్రీడమ్ ఆయిల్), హైదరాబాద్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ పి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తమ సంస్థ గత 8 సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొంటున్నామని అందులో భాగంగానే తిరుపతి లాంటి పుణ్యక్షేత్రంలో తమ సంస్థ తరఫున సీసీ కెమెరాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

### పి గన్నవరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ
## నూతన కార్యాలయం ప్రారంభోత్సవం




అంబాజీపేట,: పి.గన్నవరం నియోజకవర్గం వై.ఎస్. అర్ కాంగ్రెస్ పార్టి నూతన కార్యలయం ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన. జక్కంపూడి విజయలక్ష్మి ,తోట త్రిమూర్తులు ,జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, పి.గన్నవరం నియోజకవర్గ జిల్లా కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్, విత్తనాల ఇంద్రశేఖర్, నక్క వెంకటేశ్వరరావు, కుడుపూడి సూర్యనారాయణ, బొమ్మని ఇస్రాయిల్, పిల్లి సూర్య ప్రకాష్, పినిపే శ్రీకాంత్, చెల్లుబోయిన శ్రీను, మందపాటి కిరణ్ కుమార్,కుడిపూడి భరత్ భూషణ్ , పి.కె రావు , ఎం.పి.పి దొమ్మేటి వెంకటేశ్వరావు , జడ్పీటీసీ బుడిద వరలక్ష్మి, దొమ్మేటి సత్యమోహన్ , చిట్టూరి రాధా బాయ్, ఒక్క లంక రాధాకృష్ణ ,వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు, జిల్ల నాయకులు, మండల నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్, గ్రామ శాఖ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్ కమిటీ ఉపాధ్యక్షులు, సోషల్ మీడియా వారియర్స్, గృహ సారధులు, నాయకులు, కార్యకర్తలు మరియు వై ఎస్ అర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మండల కార్యాలయంలో యోగాంధ్ర పై సమీక్షా సమావేశం



రామసముద్రం,జూన్ 18 : రామసముద్రం మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్రాకు సంబంధించి టిఓటి లందరితో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడమైనదని ఎంపీడీవో భానుప్రసాద్ తెలియజేశారు. ఉదయం జరిగిన యోగా కార్యక్రమముకు సంబంధించి ప్రతి టిఓటి నుండి స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో,డిప్యూటీ ఎంపీడీవో,టిఓటిల ఫోటోలను వెరిఫై చేసి,తగు సూచనలు ఇవ్వడమైందని, జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జరిపే ప్రోగ్రాంకు సంబంధించి అందరికీ తగు సూచనలు ఇవ్వడమైనదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నాగరాజు, ఎంపీడీవో భానుప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### గూడూరుకు విచ్చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే
## డిఐజి ఎండి. షాదాబ్ జెబ్ ఖాన్
#### ఘన స్వాగతం పలికిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్.
#### మిసైల్ మ్యాన్ పేరిట ట్రస్ట్ స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న తాజుద్దీన్ కి అభినందనలు తెలియజేసిన ఎస్.సి.ఆర్ డి.ఐ. జి



(స్వామి)గూడూరు : బుధవారం 9 గంటలకు గూడూరు కు విచ్చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే డిఐజి ఎండి. షాదాబ్ జెబ్ ఖాన్ కి శాలువాలతో, పూలవూలలతో సత్కరించి, పూల బొకే అందజేసి ఘన స్వాగతం పలికిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఎస్.సి.ఆర్ డి.ఐ.జి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిస్సైల్ మాన్ పేరిట ట్రస్ట్ స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న తాజుద్దీన్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ట్రస్ట్ సభ్యులనీ ఆప్యాయంగా పలకరించి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని అలాగే మీ సేవలు కార్యక్రమాలు ఈ యొక్క గూడూర్ డివిజన్ కె కాకుండా జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలియజేశారు. అలాగే ఈ యొక్క ట్రస్ట్ సేవలు ఫైల్స్ ను పరిశీలించారు. శభాష్ తాజుద్దీన్ భాయ్ అని అభినందించారు. తాజుద్దీన్ మాట్లాడుతూ డీఐజీ సార్ కి మా ట్రస్ట్ సభ్యులందరి తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మేము చేపట్టే ఈ సేవా కార్యక్రమాలు దైవాశీసులతో పాటు ఇలాంటి పెద్దల ఆశీస్సులతో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని తెలియజేస్తూ నిరుపేదలకు,బడుగు, బలహీన,వర్గాలకు ఎల్లప్పుడూ మా యొక్క డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుంది అని మా సభ్యులందరూ తరఫున తెలియజేస్తున్నాను అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యం. నరేంద్రనాథ్ చౌదరి,పాస్ సంస్థ చైర్మెన్ దగ్గోల్ సురేంద్రబాబు, షేక్ అరీఫ్, షేక్ నాయకుల ఫయాజ్ ,వై శ్రీనివాసులు, షేక్ మక్బూల్ ,ధనుష్ కృష్ణ చౌదరి, ప్రసాద్ గౌడ్, మనోజ్ కుమార్, బి పృధ్వి మరియు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు




(అరుణ ప్రభ న్యూస్): మండల కేంద్రమైన చౌడేపల్లి ఆరోగ్య కేంద్రం నందు ఈనెల 19న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మండల వైద్యాధికారి పవన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఎం ఎన్ ఐ హాస్పిటల్ చెన్నై వారి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేసి కంట్రీలో పొరవున్నవారికి ఉచితముగా కంటి ఆపరేషన్ చేసి లెన్స్ అమర్చబడుతుందన్నారు వెంటనే ఆసుపత్రి వాహనంలో చెన్నైకి వెళ్ళుటకు సిద్ధముగా రావలెను అన్నారు ఆపరేషన్ కి ఎంపికైన వారికి భోజనము వసతి నల్ల కంటి అద్దములు మందులు ఉచితంగా ఇవ్వబడుతుందన్నారు ఇంతకుముందు కంటి ఆపరేషన్ చేయించుకున్న వారు ఈ శిబిరంలో తప్పకుండా కంటి పరీక్షలు చేసుకొనవలయునని అన్నారు తలనొప్పి కంటిలో నీరు కారుట కన్ను అదురుట కంటిలో మంటలు దగ్గర చూపు దూరపు చూపు గంటికి సంబంధించిన వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు

### చెవిరెడ్డి భాస్కరరెడ్డి అక్రమ అరెస్టు పై
## చంద్రగిరి నియోజకవర్గం రగులుతోంది




న్యూస్ స్టేట్ బ్యూరో చీఫ్ అమరావతి : చెవిరెడ్డి అక్రమ అరెస్టుపై చంద్రగిరి రగులుతోంది.. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. సేవ్ డెమొక్రసీ.. సేవ్ ఏపీ.. వి సపోర్ట్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ ముందున్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఏపీలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి అరెస్టులు కూటమి ప్రభుత్వ అరాచకాలకు పారాకాష్టగా భావిస్తున్నామని, అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. చెవిరెడ్డి అక్రమ అరెస్టును సంఘటితంగా ఎదుర్కొంటామని, ఆయనకు ఏ సబంధంలేని లిక్కర్ స్కాంలో అక్రమంగా అరెస్టు చేసిన చెవిరెడ్డి అతి త్వరలో కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. అరెస్టులతో చెవిరెడ్డిని భయపెట్టలేరని, ఉధ్యమమే ఊపిరిగా పెట్టుకున్న నాయకుడు చెవిరెడ్డి అన్నారు. అసలు చెవిరెడ్డిని ఎందుకు అరెస్టు చేశారు.. చంద్రగిరి ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకున్నందుకు అరెస్టు చేశారా..? కరోనాలో పార్టీలకు అతీతంగా అందరినీ కాపాడినందుకు అరెస్టు చేశారా..? పండుగలు వస్తే ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకులా కానుకలు పంపించి ప్రజల కళ్లలో ఆనందం చూసినందుకు అరెస్టు చేశారా..? కోట్ల రూపాయలు ఖర్చు చేసి పల్లె ప్రగతిని పరుగులు పెట్టించినందుకు అరెస్టు చేశారా..? దేనికోసం..? సిట్ అధికారులు ఎవ్వరి కళ్లలో ఆనందం చూడటానికి ఇదంతా చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెవిరెడ్డికి ఆయన కుటుంబానికి అండగా నిలబడి సైనికుల్లా పనిచేస్తామని స్పష్టం చేశారు.



# అంబులెన్స్కు దారి ఇవ్వని జనం
### మానవత్వ మా నీ చిరునామా ఎక్కడ!!
### ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంపై రోగులు ఆవేదన!!




విశాఖపట్నం : మాయమైపోతున్నడమ్మా.. మనిషన్నవాడు.. అంటారు ప్రజాకవి. నిజమే యాంత్రిక జీవనంలో తమ సొంత ప్రయోజనాలు తప్ప సాటి మనుషుల పట్ల జాలీ దయాలేని జనం పె రిగిపోతున్నారు. దీనికి ఉదాహరణ రోగులను అత్యవసర చికిత్సలకు ఆసుపత్రులకు తరలించడానికి అంబులెన్సుకు దారి ఇవ్వకపోవడం పట్ల మానవతావాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశాఖ నగరంలో అనేక ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్ద సంఖ్యలో రోగులు వివిధ ప్రాంతాల నుండి అంబులెన్స్ లో వస్తుంటారు. సకాలంలో రోగులను ఆసుపత్రులకు చేర్చకపోతే పరిస్థితి విషమించే అవకాశం ఉంది. గంటల కొద్ది ట్రాఫిక్ లో చిక్కుకు పోవడం రోగులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ట్రాఫిక్ పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినబడుతున్నాయి. నగర పోలీస్ కమిషనర్ దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపి ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
# ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



## 6వ రోజు ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర దాడులు..



### 609 మంది మృతి

**న్యూఢిల్లీ,:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య సైనిక వివాదం బుధవారం మరింత తీవ్రమైంది. వరుసగా ఆరో రోజు ఇరుపక్షాలు ఒకదానిపై ఒకటి భీకర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. ఇరుదేశాల వైమానిక దాడుల్లో ఇప్పటివరకు మొత్తం 609 మంది ప్రాణాలు కోల్పోగా వందల మంది పౌరులు గాయపడ్డారు. ఇరాన్‌లో 585 మంది మరణించగా.. ఇజ్రాయెల్‌లో 24 మంది వైమానిక దాడుల కారణంగా చనిపోయినట్లు నివేదికలు వెల్లడించాయి. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇజ్రాయెల్‌పై ఫట్టా-1 హైపర్‌సోనిక్ క్షిపణిని ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ తో దాడుల్లో ఈ క్షిపణిని ఇరాన్ మొదటిసారి ఉపయోగించినట్లు అంతర్జాతీయ నివేదికలు తెలిపాయి. ఈరోజు తెల్లవారుజాము నుండి.. ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌పై క్షిపణులతో ఇరాన్ విరుచుకుపడింది. దాదాపు 400 క్షిపణులను ప్రయోగించిందని.. వాటిని ఇజ్రాయెల్ అడ్డుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, అనుమానిత సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ టెహ్రాన్ సమీపంలో వైమానిక దాడులు కొనసాగిస్తోంది. కాగా, ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో చేరాలని డొనాల్డ్ ట్రంప్ ఆలోచిస్తున్నారని అమెరికా మీడియా నివేదించింది. దాంతోపాటు జీ7 శిఖరాగ్ర సమావేశం నుండి ట్రంప్ ఆకస్మికత్తుగా తిరిగి అమెరికా రావడంతో అమెరికా ఇజ్రాయెల్‌తో చేతులు కలుపుతుందనే ఊహాగానాలు మరింత బలపడ్డాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ మంగళవారం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడారని.. అమెరికన్ యుద్ధ విమానాలను రంగంలోకి దింపనున్నట్లు అమెరికా అధికారులు ధృవీకరించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఎక్కడ దాకున్నాడో తమకు తెలుసని.. మర్యాదగా బయటకు వచ్చి లొంగిపోవాలని ట్రంప్ హెచ్చరించాడు. ఈ నేపథ్యంలో ఖమేనీ.. యుద్ధం ప్రారంభమైందని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ తర్వాత ఇరాన్, ఇజ్రాయోల్ పై దాడులకు దిగింది.

## అది నిజమే.. నేను కూడా బాధితురాలినే: వైఎస్ షర్మిల



**హైదరాబాద్, :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ పై ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక కామెంట్స్ చేశారు. తన ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందని ఆమె చెప్పారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి అయిన మాజీ ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావు.. సుప్రీం ఆదేశాల మేరకు భారత్ కు వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ఇప్పటివరకు ఆయనను మూడుసార్లు విచారించిన అధికారులు.. ఈ కేసులో దూకుడు పెంచారు. మరోసారి ఈ కేసులో నిందితులైన ప్రణీత్ రావు వంటి వారిని మళ్లీ విచారిస్తూ కీలక సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ క్రమంలో వైఎస్ షర్మీల ఫోన్ ట్యాపింగ్ పై స్పందించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ నిజమేనని చెప్పారు. "బైబిల్ మీద ప్రమాణం చేసి చెప్తున్నా ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నది వాస్తవమే. నా ఫోన్, నా భర్త ఫోన్, నా దగ్గర వాళ్ల ఫోన్‌లు ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధారించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మని చెప్పినా వస్తా. ఫోన్ ట్యాపింగ్‌పై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు విచారణ వేగవంతం చేయాలి. తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్, జగన్ సంబంధం ముందు.. రక్తసంబంధం కూడా చిన్నబోయింది" అని షర్మిల పేర్కొన్నారు.

## డిజిటల్ సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యం: రేవంత్ రెడ్డి



హైదరాబాద్: గూగుల్ ఆవిర్భావం నుంచి ప్రపంచం మారిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు మన జీవితం అంతా డిజిటల్‌తో ముడిపడిపోయిందని, డిజిటల్ సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యమైన అంశమని వివరించారు. గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మన ఎకానమీ, గవర్నమెంట్ అన్ని డిజిటల్ అయ్యాయన్నారు. గ్లోబల్ కంపెనీలకు హైదరాబాద్ ఫస్ట్ ఛాయిస్ గా మారిందని, 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్‌గా మారుతుందని జోస్యం చెప్పారు. దేశ జిడిపికి తెలంగాణ 5 శాతం వాటా అందిస్తోందని, మహిళలను కోటీశ్వరులను చేసే పథకాలను చేపట్టామని, మహిళా సాధికారతకు గూగుల్ సహకారం ఆశిస్తున్నామని పేర్కొన్నారు. జిఎస్ఇసి హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని స్పష్టం చేశారు. గూగుల్ అనేది ఇన్నోవేటివ్ కంపెనీ అని, మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం అని, నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశామని రేవంత్ వివరించారు. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని, తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారని కొనియాడారు. తమ ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చామని రేవంత్ స్పష్టం చేశారు.

## కేసీఆర్ సంచలన నిర్ణయం..
## రైతుల పక్షాన మరో పోరాటం..!



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నారు. ఇక రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. కేసీఆర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం జరగనుంది. రైతుల కొరకు ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయించారు. కాగా.. జూన్ 15న మాజీ మంత్రి హరీష్‌రావు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు.

# కాంతివేగంతో డేటా

## అత్యంత భద్రమైన క్వాంటమ్ కమ్యూనికేషన్ పరీక్ష సక్సెస్
## డీఆర్‌డీవో, ఐఐటీ ఢిల్లీ శాస్త్రవేత్తల ఘనత



ప్రపంచంలోనే అత్యాధునిక, అత్యంత సురక్షితమైన సమాచార బదిలీ విధానమైన క్వాంటమ్ కమ్యూనికేషన్స్‌లో భారత్ తన సత్తా చాటింది. తొలిసారిగా అత్యంత భద్రమైన డేటా ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ అయిన క్వాంటమ్ కమ్యూనికేష్‌ను విజయవంతంగా పరీక్షించామని రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)%-%ఢిల్లీ సంయుక్తంగా ప్రకటించాయి. దీంతో డేటా హ్యాకింగ్‌కు ఎలాంటి అవకాశంలేని విధానాన్ని భారత్ తన రహస్య సమాచారమార్పిడి కోసం వినియోగించుకునేందుకు అవకాశం లభించింది. ఢిల్లీ క్యాంపస్‌లో ఫ్రీ-స్పేస్ ఆప్టికల్ లింక్ ద్వారా శాస్త్రవేత్తలు ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరీక్షించి చూశారు. ఈ వివరాలను రక్షణ శాఖ వెల్లడించింది. సెకన్‌కు 250 బిట్స్ సెక్యూర్ కీ రేటుతో ఈ విధానాన్ని పరీక్షించారు. ప్రయోగాన్ని విజయవంతం చేసిన శాస్త్రవేత్తలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అభినందించారు.

### ఏమిటీ క్వాంటమ్ కమ్యూనికేషన్?

క్వాంటమ్ కమ్యూనికేషన్ అనేది సాధారణ ప్రజలు అస్సలు నమ్మలేనంతటి, గమ్మత్తైన సమాచార మార్పిడి విధానం. సాధారణభాషలో చెప్పాలంటే.. ఇద్దరు స్నేహితుల వద్ద చెరో వాకీటాకీ ఉందనుకుందాం. వాకీటాకీ అనేది కాస్తంత దూరాలకు మాత్రమే పనిచేస్తుంది. కానీ ఈ స్నేహితుల్లో ఒకడు చంద్రమండలం మీద ఉన్నాసరే అతను మాట్లాడేది ఇతని వాకీటాకీలో వినిపిస్తే ఎలా ఉంటుంది?. మధ్యలో ఎవ్వరూ వీరి మాటలను ట్రాక్ చేయడంగానీ, హ్యాక్‌చేయడంగానీ కుదరకపోతే!. అద్భుతమే కదా. ఆ అద్భుతాన్ని సుసాధ్యంచేసే ప్రక్రియే క్వాంటమ్ కమ్యూనికేషన్. విశ్వంలోనే అత్యంత సూక్ష్మమైన కాంతి అణువు(ఫొటాన్)ల సాయంతో పూర్తి సురక్షితంగా సమాచారాన్ని చేరవేయవచ్చు.

### ఇదంతా క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్ మహిమ!

క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్ దృగ్విషయం కారణంగా ఇలా అతిసూక్ష్మస్థాయిలో డేటాను మరోచోటుకు బదిలీచేయొచ్చు. దూరంతో సంబంధంలేకుండా ఎంతటి దూరాల మధ్యనున్న అణువుల మధ్య కూడా ఒక మార్మికమైన బంధం, బదిలీ సాధ్యమవుతుంది. దీనినే క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్ అంటారు. కిలోమీటర్ దూరంలోని అణువుల మధ్య డేటా ట్రాన్స్‌ఫర్‌ను డీఆర్‌డీవో, ఐఐటీ శాస్త్రవేత్తలు విజయవంతంగా పూర్తిచేశారు. దీనిని సింపుల్‌గా చెప్పాలంటే... 1990 దశకంలో పెద్ద హిట్ అయిన హీరో నాగార్జున సినిమా 'హలో బ్రదర్' చూసే ఉంటారు. అందులో కవల సోదరుల్లో ఒకరు ఎలా డ్యాన్స్‌చేస్తే మరొకరు అలాగే కాలుకదపడం, ఎలా ఫైట్‌చేస్తే అలాగే డిష్యుండిష్యుం పోరాటం చేయడం చూసే ఉంటారు. క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్‌లో కూడా అచ్చం ఇలాగే ఒక అణువుపై మనం సమాచారాన్ని నిక్షిప్తం చేస్తే 'క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్' ద్వారా దానితో అదృశ్యబంధం ఏర్పర్చుకున్న ఫొటాన్ కణం మీద సైతం అదే సమాచారం ఠక్కున ప్రత్యక్షమవుతుంది. పాత సినిమాల్లో మంత్రదండం సాయంతో మాంత్రికుడు ఒకచోట మాయమై మరోచోట ప్రత్యక్షమైనట్లు డేటా సైతం ఒక చోట నుంచి మరో చోటుకు కాంతివేగంతో ప్రసారమవుతుంది. నేటి సైబర్ ప్రపంచంలో దాదాపు ప్రతీ సమాచారం హ్యాకర్ల చేతికి చిక్కుతుంది. కానీ క్వాంటమ్ కమ్యూనికేషన్‌లో ఇది అసాధ్యం. ఒకవేళ అత్యంత నిపుణుడైన హ్యాకర్ ఈ జంట మధ్య డేటాచోరీకి యత్నిస్తే వెంటనే ఈ సెండర్, రిసీవర్లకు తెల్సిపోతుంది.

### ఫ్రీ-స్పేస్ ద్వారా..

ఫ్రీ-స్పేస్ అంటే బహిరంగంగా ఈ సమాచార బదిలీ జరుగుతుంది. ఇందులో ఎలాంటి కేబుళ్లకు, వైర్లకు పనిలేదు. వేల కిలోమీటర్లదూరంలోని రెండు భవంతుల మధ్య, రెండు శాటిలైట్ల మధ్య కూడా క్వాంటమ్ కమ్యూనికేషన్‌ను ఉపయోగించవచ్చు. సైనిక రహస్యాల స్థాయిలో అత్యంత సురక్షితంగా డేటాను పంపించడానికి ఇప్పుడు అందుబాటులో ఉన్న అన్ని ఇంటెలిజెన్స్ టూల్స్ కంటే క్వాంటమ్ కమ్యూని కేషన్ అనేది మెరుగైంది. ఈ విధానంలో పంపే సమాచారాన్ని మూడో వ్యక్తి పసిగట్టలేరు. భారత్‌లో భవిష్యత్తులో క్వాంటమ్ నెట్‌వర్క్ లు, అల్ట్రా సెక్యూర్ ఇంటర్నెట్ కనెక్షన్లకు ఈ విధానం బాటలువేయనుంది. ఎన్‌క్రిప్షన్ ద్వారా జాతీయ భద్రత, రక్షణ, ఆర్థిక, టెలికమ్యూనికేషన్స్ రంగాల్లో భవిష్యత్తులో ఈ సాంకేతికతను విరివిగా వాడుకోవచ్చు.

# పిల్లలను కనడానికి ఆలోచిస్తున్న వైనం

### ఇప్పుడే వద్దు! ఇద్దరు చాలు!!
### వద్దనుకోవడం లేదా వాయిదాకు మొగ్గ
### ఆర్థిక, అనారోగ్య సమస్యలే ప్రధాన కారణం
### అమెరికా, భారత్‌లలో కొన్ని విషయాల్లో పోలికలు ఐక్యరాజ్యసమితి నివేదికలో ఆసక్తికర అంశాలు



'ఉద్యోగం / వ్యాపారంలో స్థిరపడాలి. ఆ తర్వాతే పెళ్లి, పిల్లలు'.. ఇంతేగా ఓ సగటు యువతీ, యువకుడి ఆలోచన. ఇదంతా పెళ్లికి ముందు. పెళ్లి తర్వాత వారి ఆలోచనల్లో చాలా మార్పులొస్తున్నాయి. ఇప్పుడే వద్దు అని చెప్పేవారు కొందరైతే.. ఇద్దరిని మించి పెంచలేం బాబోయ్ అంటున్నవారు మరికొందరు. పిల్లలను వద్దనుకోవడానికి లేదా వాయిదా వేయడానికే మొగ్గుచూపుతున్న జంటల సంఖ్య పెరుగుతోంది. ప్రధానంగా విద్యావంతులైన మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళల్లో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా చూస్తే.. ఆర్థిక, అనారోగ్య సమస్యలే పిల్లలను కనాలా వద్దా అన్న నిర్ణయం తీసుకోవడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది.

### అనారోగ్య సమస్యలు

వంధ్యత్వం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు భారత్‌లో 13 శాతం, అమెరికాలో 16 శాతం మంది వెల్లడించారు. పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్) వంటి హార్మోన్ల సమస్యలు, థైరాయిడ్, ఊబకాయం వంటివి సంతానోత్పత్తికి ఆటంకంగా మారుతున్నాయి. సమయపాలన లేని ఆహారపుటలవాట్లుబీ విధులు, ఉద్యోగంలో భాగంగా గంటల తరబడి కంప్యూటర్లకు అతుక్కుపోవడం, శారీరక శ్రమ లేమి, వంశపారంపర్యంగా వస్తున్న సమస్యలు కూడా తమ వంతు పాత్ర పోషిస్తున్నాయి. గర్భధారణ సమయంలో సరైన వైద్య సంరక్షణ లేకపోవడం కారణమని భారత్‌లో 14 శాతం, యూఎస్‌లో 8 శాతం మంది తెలిపారు. గర్భం వచ్చిన తర్వాత తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించాలి. వారు సూచించిన పరీక్షలు చేయించడంతోపాటు, మందులు వాడాలి. ఈ ప్రక్రియను ఆర్థికంగా భారంగా భావించడమో, లేదా వైద్య సౌకర్యాలు లేకపోవడమో కారణంగా.. మాతృత్వాన్ని కాదనుకోవడమో, వాయిదా వేయడమో చేస్తున్నారు.

**పిల్లలు వద్దనుకోవడం లేదా పిల్లలను కనడం వాయిదా వేయడానికి కారణం (చెప్పినవారి శాతం)**

| కారణం | భారత్ | అమెరికా |
|---|---|---|
| ఆర్థిక పరిమితులు | 38 | 38 |
| నిరుద్యోగం, ఉద్యోగ అభద్రత | 21 | 17 |
| వంధ్యత్వం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు | 13 | 16 |
| గర్భధారణ సంబంధిత వైద్య సంరక్షణ లేమి | 14 | 8 |
| నాణ్యమైన పిల్లల సంరక్షణ లేమి | 18 | 12 |
| భాగస్వామి తక్కువ మంది పిల్లలను కోరుకోవడం | 19 | 19 |
| తీవ్రమైన అనారోగ్య సమస్యలు లేదా వ్యాధులు | 15 | 12 |
| గృహ సంబంధ సమస్యలు (అధిక అద్దెలు, సరిపడా స్థలం లేకపోవడం వగైరా) | 22 | 15 |

### చూసుకునేవారు లేక..

తగినంత/నాణ్యమైన పిల్లల సంరక్షణ అవకాశాలు లేకపోవడం కారణమని భారత్‌లో 18 శాతం, అమెరికాలో 12 శాతం మంది తెలిపారు. అంటే పిల్లలను చూసుకోవడానికి పెద్దవారు అందుబాటులో లేకపోవడం, సంరక్షణ కేంద్రాల లేమి.. కుటుంబాలను గణనీయంగా ప్రభావితం చేస్తున్నాయి. పిల్లలను చూసుకునేవారు లేకపోతే తల్లిదండ్రులు పని చేయడం కష్టతరం అవుతుంది. వారి ఆర్థిక స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా మహిళలు ఉద్యోగాలకు దూరం కావడానికి దారితీస్తుంది. ఇలాంటి కారణాలతో భాగస్వామి తక్కువ మంది పిల్లలను కోరుకోవడమూ ప్రధాన కారణమని భారత్, యూఎస్‌లలో 19 శాతం మంది వెల్లడించారు. మనదేశంలో జననాల రేటు 1960లలో సగటున ఒక్కో మహిళకు సుమారు 6గురు పిల్లలుగా ఉండేది. ఇప్పుడు ఇది 1.9కి పడిపోయింది. అంటే ఇద్దరు పిల్లలు కూడా కాదన్నమాట. ప్రపంచ సగటు 2.2తో పోలిస్తే ఇది తక్కువే. ఇందుకు ఆర్థిక పరిమితులు, ఉద్యోగ అభద్రత, అనారోగ్య సమస్యలు... ఇలా ఎన్నో కారణాలు. యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ (యూఎన్‌ఎఫ్‌పీఏ) రూపొందించిన 'స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ 2025' నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచ జనాభాలో 37 శాతం మంది ఉన్న భారత్, అమెరికా వంటి 14 దేశాల్లో ఈ సర్వే నిర్వహించారు.

### ఇద్దరు చాలంటున్నారు

ఎంతమంది పిల్లలు కావాలని అడిగితే ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది చెప్పిన సమాధానం.. ఇద్దరు! మనదేశంలో అసలు పిల్లలే వద్దన్నవారు సగటున 5 శాతం కాగా, ఇది అమెరికాలో సుమారు 14 శాతం కావడం గమనార్హం. ఒక్కరే చాలని మనదేశంలో సగటున 14 శాతం మంది చెబితే.. అమెరికాలో కేవలం 7 శాతం మందే ఇలా కోరుకున్నారు. ఇద్దరు బిడ్డలు కావాలని మనదేశంలో పురుషుల్లో 33 శాతం, మహిళల్లో 41 శాతం మంది చెప్పారు. అమెరికాలో ఇలా కావాలన్నవారి సగటు కేవలం 26 శాతమే. మనదేశంలో ముగ్గురు లేదా నలుగురు పిల్లలు కావాలన్నవారు స్త్రీ, పురుషుల్లో గరిష్ఠంగా 6 శాతాన్ని కూడా మించలేదు. ఆసక్తికరంగా అమెరికాలో ఇలా కావాలన్నవారు దాదాపు 16 శాతం.

### ఆర్థిక పరిమితులు

భారత్, అమెరికాలో ఆర్థిక పరిమితులే ప్రధానంగా మాతృత్వానికి అడ్డంకిగా ఉన్నాయని 38 శాతం మంది వెల్లడించారు. ఆదాయ అసమానతలు, అప్పులు పేరుకుపోవడం, ఊహించని ఖర్చులు, ఉద్యోగ భద్రత లేకపోవడం, నిరుద్యోగం, పొదుపు లేకపోవడం లేదా సరైన ఆర్థిక ప్రణాళిక లేకపోవడం వంటి ఆర్థిక పరిమితులు చుట్టుముడుతున్నాయి. ఈ సవాళ్లే కుటుంబ జీవితంలోని వివిధ అంశాలను.. ప్రధానంగా బిడ్డలను కనాలన్న నిర్ణయాన్ని కూడా ప్రభావితం చేస్తున్నాయి. పిల్లలను వద్దనుకోవడానికి.. నిరుద్యోగం లేదా ఉద్యోగం పోతుందేమోనన్న అభద్రతాభావం కారణమని 21 శాతం భారతీయులు, 17 శాతం అమెరికన్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా జాబ్ మార్కెట్‌లో అనిశ్చితి ఒకవైపు.. ఏఐ వంటి నూతన సాంకేతికత రాకతో కొన్ని రంగాలకు చెందిన పలు విభాగాల్లో ఉద్యోగుల తీసివేతలు మరోవైపు.. వెరసి యువతకు ఉద్యోగాలు, కొత్త అవకాశాల వేట తప్పడం లేదు. ఇవన్నీ కూడా పిల్లలను కనాలా వద్దా అన్న నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయి.

# వలసలే వర్తమాన వాస్తవం



ఆకలి నుంచి, అగడ్తల నుంచి, వేధింపుల నుంచి, ఘర్షణల నుంచి, మృత్యువు నుంచి సుదూరంగా వెళ్లిపోవడానికీ, సురక్షితంగా బతకడానికీ సాధారణ ప్రజానీకం చేస్తున్న ప్రయత్నాలు ప్రపంచంలో అంతకంతకూ ఎక్కువవుతున్నాయి. ప్రతి దేశంలోనూ జాతీయవాద ధోరణులు పెరిగి, మెజారిటీ వాదం ముదిరి సరిహద్దులు మూసుకుపోతున్నా బతుకుపోరులో పరాజితులవుతున్న సాధారణ జనం ఎప్పటిలా 'వలస గీతం' పాడుతూనే ఉన్నారు. నిరుడంతా ఒక దేశం నుంచి మరో దేశానికి కోట్లాదిమంది ప్రజానీకం వలసపోయారని లాన్సెట్ నివేదిక ప్రకటించింది. ఒక్క మాటలో- ప్రతి ఎనిమిది మందిలో ఒకరు స్వస్థలాలను వదిలిపోతున్నారు. ఒక్కో దేశంలో ఒక్కో సమస్య. నియంత పోకడలతో ఉండే పాలకులు కావొచ్చు... సాయుధ ముఠాల బెదిరింపుల వల్ల కావొచ్చు, కళ్లముందు జరుగుతున్న ఘర్షణలు ముదిరి తమను కూడా కబళిస్తాయన్న భయం కావొచ్చు-ఎందరెందరో సురక్షిత ప్రదేశాలను అన్వేషిస్తూ తెలియని తీరాలకు పయనమవుతున్నారు. వీటికి తోడు ఈ 21వ శతాబ్దంలో వాతావరణ మార్పుల కారణంగా వచ్చిపడుతున్న సమస్యలు కూడా వలసలను పెంచుతున్నాయని లాన్సెట్ నివేదిక సూచిస్తోంది. భారీ ఆనకట్టల నిర్మాణం, మైనింగ్, పరిశ్రమల స్థాపన వంటి వాటికి అభివృద్ధి పేరిట అనుమతులిస్తున్నారు. ప్రభుత్వాలు నామమాత్రంగా ఇచ్చే పరిహారం ఏ మూలకూ చాలక, చేసేందుకు పనులేమీ లేక వలసలు తప్పటం లేదు. ఇలాంటి 'అభివృద్ధి' పర్యవసానంగా కరువు, వరదలు, ఇతరేతర ప్రకృతి వైపరీత్యాలు కాటేస్తు న్నాయి. ఆహారం, మంచినీరు సంగతలా ఉంచి కనీసం తలదాచుకోవటానికి కూడా ఏమీ మిగలక పోవటం సమస్యాత్మకం అవుతోంది. ఇలాంటివారిని స్వదేశంలోనే సంశయంతో చూస్తారు. తమ వనరులు కాజేస్తారని, జీవికకు ముప్పు తెస్తారని ఆందోళన పడతారు. పరాయి దేశాలకు పోతే చెప్పేదేముంది? మన దేశం వరకూ చూస్తే వలసల్లో దాదాపు 99 శాతం అంతర్గతమైనవేనన్నది నిపుణుల మాట. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు వలసలు అధికంగా ఉంటుండగా, వారికి ఆశ్రయమిచ్చే రాష్ట్రాల్లో ఢిల్లీ, మహారాష్ట్రలది అగ్రస్థానం. వలసపోయే వారిలో ఇతరేతర సమస్యలకు తోడు ఆరోగ్య సమస్యలు కూడా తక్కువేమీ కాదు. ఎండనక, వాననక, తిండితిప్పలు లేక గత్యంతరం లేక కాలినడకన వెళ్లేవారుంటారు. ఎగిసిపడు తున్న అలలు కలవరపరుస్తున్నా, ఏ క్షణమైనా మింగేస్తాయన్న భయాందోళనలున్నా నాటుపడవ లపై సముద్రాలను దాటాలని చూసేవారూ ఉంటున్నారు. ఇలాంటివారంతా వ్యాధుల బారినపడి ఆదరించేవారు లేక, వైద్యసాయం అందక మృత్యుముఖంలోకి పోతున్నారు. తొలుత 2008లో, ఆ తర్వాత 2017లో ఐక్యరాజ్యసమితి ఈ సమస్యపై తీర్మానాలు చేసింది. ప్రత్యేకించి వలసదారుల ఆరోగ్యావసరాలను చూసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సభ్యదేశాలకు సూచించింది. అయిదేళ్ల క్రితం ప్రపంచ ఆరోగ్యసంస్థ ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. కానీ ఆ సంస్థలో దీనిపై శ్రద్ధపెట్టి పనిచేసే విభాగాలు ఆర్థిక సమస్యలతో మూతబడ్డాయి. వలసదారుల్ని చూసి భయపడే సాధారణ ప్రజానీకం, దీన్ని తమకనుకూలంగా మార్చుకుని అధికారం అందుకోవాలనుకునే రాజకీయ పక్షాల నాయకులు సమస్యను మరింత జటిలం చేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో వలసదారుల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన చర్యలు కూడా ఉన్నాయి. కానీ పట్టించుకునే వారేరి? సక్రమంగా ఆలోచించి వినియోగించుకుంటే వలసదారులు ఏ సమాజాభివృద్ధికైనా తోడ్పడతారు. చాలా రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, బిహార్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చే నిర్మాణరంగ, వ్యవసాయరంగ కార్మికులకు పనులు లభిస్తున్నాయి. కానీ వారి యోగక్షేమాలు పట్టక పోవటం, వారి నైపుణ్యాభివృద్ధికి అవసరమైన పథకాలు లేకపోవటం సమస్యలకు దారి తీస్తోంది. దురదృష్టవశాత్తూ హింసనుంచీ, వేధింపులనుంచీ తప్పించుకుని వస్తున్న వలసదారుల్ని అనుమాన దృక్కులతో చూసే వైఖరి పెరుగుతోంది. ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించిన మొదట్లోనే ప్రపంచ మానవ హక్కుల డిక్లరేషన్ వెలువరించింది. దానికి అనుగుణంగా 1951లో శరణార్థుల ఒడంబడిక అమల్లోకొచ్చింది. మన దేశంతోపాటు ఇండొనేసియా, క్యూబా, ఎరిత్రియా, లిబియా వంటి దేశాలు దానిపై సంతకం చేయలేదు. అలా సంతకం చేయకపోయినా శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ వంటి దేశాలనుంచి వచ్చిన శరణార్థులను భారత్ ఆదుకుంది. టిబెట్ నుంచి వచ్చిన 80,000 మంది గత కొన్ని దశాబ్దాలుగా ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారు. కానీ ఆ ఒడంబడికను గుర్తించి సంతకం చేస్తే దానికింద శరణార్థులకు కల్పించాల్సిన తప్పనిసరి సదుపాయాలు వగైరా వుంటాయి. ఇక్కడికొచ్చినవారు వాటిని కోల్పోవాల్సి వస్తోంది. ఎంతో సంపన్నవంతమైన అమెరికాయే వలసలను అడ్డుకోవటానికి వేలాది మందిని జైళ్లపాలు చేస్తోంది. వెనక్కి పంపుతోంది. చాలా యూరప్ దేశాలు ఆ మార్గాన్నే అనుసరిస్తున్నాయి. ఇక అంతంత మాత్రం ఆర్థిక వ్యవస్థలతో సతమతమయ్యే దేశాల్లో శరణార్థులను, వలసదారులను ఆదరిస్తారని ఆశించటం దురాశే. ఎవరెంత వ్యతిరేకిస్తున్నా, ద్వేషిస్తున్నా వలసలు ముమ్ముందు మరింత పెరుగుతాయని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. ఎందుకంటే వారు తమ ఇష్టానుసారం రావటం లేదు. తప్పనిసరై, గత్యంతరం లేక స్వస్థలాలను వదల వలసి వస్తోంది. వలసలను వ్యతిరేకించటం కాక, వాటిని అనుకూలంగా మలుచుకోవటం ఎలాగో నేర్చుకోవటం అన్ని దేశాలకూ తప్పనిసరి.

## సెటిల్మెంట్లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు: కెటిఆర్



హైదరాబాద్: కాంగ్రెస్ హయాంలో సెటిల్మెంట్లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు మారాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు విమర్శించారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేశాడని ఫిర్యాదు చేస్తే ఉల్టా తమ పార్టీ నేత కర్కబోయిన కుంటయ్యపైనే కేసు బనాయించి వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. సివిల్ మ్యాటర్ లో దూరి పోలీసులు సెటిల్మెంట్లు, అరాచకాలు చేయడం సమాజానికి ఎంత మాత్రం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ నేత భూమిని కబ్జా చేయడంతో ఆత్మహత్య చేసుకున్న బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి కర్కబోయిన కుంటయ్య కుటుంబాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇవాళ సిరిసిల్లలో పరామర్శించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఏం చెబితే అది చేయడాన్నే డ్యూటీగా భావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపెట్టమన్నారు. తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదన్నారు. మొన్న ఎసిబి విచారణ జరుగుతున్నప్పుడు తన కోసం హైదరాబాద్ దాకా వచ్చి ధైర్యం చెప్పిన కుంటయ్య అదే రోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి తన మనసు కకావికలమైందన్నారు. రాజకీయ నాయకులు అంటే అందరూ ఏదోదో ఊహించుకుంటారని, బయటికి గంభీరంగా కనిపడ్డా లోపల దుఃఖాన్ని దాచుకొని ఓ వైపు ప్రజల కోసం పనిచేస్తూ మరోవైపు కుటుంబాన్ని కాపాడుకునే క్రమంలో తీవ్ర ఒత్తిడికి గురవుతారన్నారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేయడం, పోలీసులు కూడా ఆయనకే వత్తాసు పలకడంతో కుంటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పార్టీ నేతలను పంపి ఆయనను కాపాడుకునేందుకు శాయశక్తులా ప్రయత్నించినా సాధ్యం కాలేదన్నారు. పార్టీలో నిబద్ధత కల నాయకుడు, నిఖార్సైన గులాబీ సైనికుడు కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు, వారి పెళ్లిళ్లు , ఇతర సమస్యలు అన్నింటికీ తనదే బాధ్యత అని కెటిఆర్ స్పష్టం చేశారు. కుంటయ్య కుటుంబానికి పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు కుంటయ్యకి జరిగింది రేపు మరొకరికి జరిగే అవకాశం ఉందని, ఈ అరాచకాలను ప్రభుత్వం అదుపు చేయాలన్నారు. ఈ ఆపద సమయంలో కుంటయ్య కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. పెద్దకర్మ జరిగేదాకా పార్టీ జిల్లా నాయకత్వమే అన్ని పనులు దగ్గరుండి చూసుకుంటుందన్నారు. కుంటయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని కెటిఆర్ ప్రార్థించారు.

## అమిత్ షాతో నారా లోకేష్ భేటీ



**అమరావతి,:** ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడపుతున్నారు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్.. ఇక, ఈ పర్యటనలో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.. 25 నిమిషాలకు పైగా సాగిన ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలతో పాటు.. తాజా రాజకీయ పరిణామాలపై కూడా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను అమిత్‌షాకు వివరించారు నారా లోకేష్.. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకుని.. విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు గారి సుదీర్ఘ పాలన అనుభవం ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు.. ఇక, అంతకుముందు, భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు నారా లోకేష్.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాను. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరాను. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పగా, ఉపరాష్ట్రపతి ధన్కర్ గారు స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిని వివరించాను. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని నేను ఎంచుకున్నానని చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకుని పోరాడానని ధన్కర్ తెలిపారు. ఈ సందర్భంగా యువగళం పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి అందజేశాను అని ట్వీట్ చేశారు మంత్రి నారా లోకేష్..

## ఎన్ని కుయుక్తులు పన్నినా.. జగన్ ప్రవాహాన్ని అడ్డుకోలేరు!



**అమరావతి,:** రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యం చెందిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జగ్గంపూడి రాజా అన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు వస్తున్న జనాన్ని చూసి ఓర్వలేక పోలీసులు ఆంక్షలు విధించారని మండిపడ్డారు. ఎన్ని కుయుక్తులు పన్నినా.. జగన్ ప్రవాహాన్ని అడ్డుకోలేరన్నారు. గతంలో ఎవరు ఇన్ని ఆంక్షలు పెట్టలేదని ఫైర్ అయ్యారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అవసరం వచ్చినప్పుడు సరైన గుణపాఠం చెబుతారు అని జగ్గంపూడి రాజా పేర్కొన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో మాజీ సీఎం వైఎస్ పర్యటిస్తున్నారు. అయితే ఈ పర్యటనపై పోలీసులు ఆంక్షలు విధించారు. జగన్ కాన్వాయ్‌తో పాటు మూడు వాహనాలు, వంద మందికి మాత్రమే పోలీసులు అనుమతిచ్చారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే జగ్గంపూడి రాజా మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యం చెందింది. రాష్ట్రంలో వైఎస్ జగన్‌కు వస్తున్న జనాన్ని చూసి ఓర్వలేక పోలీసులు ఆంక్షలు పెట్టారు. ఎన్ని కుయుక్తులు పన్నినా జగన్ ప్రవాహాన్ని అడ్డుకోలేరు. గతంలో ఎవరు ఇన్ని ఆంక్షలు పెట్టలేదు. మీ పరామర్శలకు ఇన్ని ఆంక్షలు ఉన్నాయో ఓసారి గుర్తుచేసుకోండి' అని అన్నారు. 'కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సంక్షేమ పథకాలను తెప్ప తగలేశారు.సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం డబ్బులు ఏవి?. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి. ఈనెల 23న రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై జిల్లా కలెక్టరేట్ల ఎదుట ఆందోళన చేస్తాం. వాలంటీర్లు నెత్తిన శఠగోపం పెట్టారు. ఎండీయూ వాహనాలను తొలగించి రేషన్ కోసం ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు' అని జగ్గంపూడి రాజా మండిపడ్డారు.

# విమానయానం గాలిలో దీపం





ఈ ఏడాది కేదార్‌నాథ్ యాత్ర సీజన్‌లో వరసగా చోటు చేసుకొంటున్న హెలికాప్టర్ ప్రమాదాలు ప్రయాణికుల భద్రతపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. ఆదివారం కేదార్‌నాథ్‌నుంచి గౌరీకుండ్‌కు వస్తున్న హెలికాప్టర్ గుప్తకాశి వద్ద కూలిపోవడంతో పైలట్, రెండేళ్ల చిన్నారి సహా హెలికాప్టర్‌లోని మొత్తం ఏడుగురూ చనిపోయారు. చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైన నెలన్నర రోజుల్లోనే ఇది అయిదో హెలికాప్టర్ ప్రమాదం కావడం గమనార్హం. ఇంతకు ముందు కూడా గత మే 8న ఉత్తర కాశీలో గంగోత్రికి యాత్రికులను తీసుకు వెళ్తున్న హెలికాప్టర్ లోయలో పడిపోవడంతో ఆరుగురు ప్రయాణికులు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మరో మూడు హెలికాప్టర్ ప్రమాదాలు సంభవించినప్పటికీ అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు. అయితే నెలన్నర వ్యవధిలోనే ఇన్ని హెలికాప్టర్ ప్రమాదాలు ఎందుకు జరిగాయి? దీనికి కారణాలేమిటి? అన్న ప్రశ్నలు ప్రతిఒక్కరిలో తలెత్తుతున్నాయి. ఆదివారం జరిగిన ప్రమాదానికి వాతావరణం హటాత్తుగా ప్రతికూలంగా మారడమే కారణమని తెలుస్తోంది. పైలట్ దట్టమైన పొగమంచు మధ్యలోకి వెళ్లి ఉండవచ్చని, ఎదురుగా ఏముందో కూడా కనిపించని స్థితిలో హెలికాప్టర్ కొండను ఢీకొని కూలిపోయి ఉంటుందని నిపుణులు అంటున్నారు. అయితే ప్రమాదం జరిగిన తీరు గమనిస్తే నిర్వాహకుల నిర్లక్ష్యం కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఈ ప్రమాదం తెల్లవారు జామున 5.17 గంటల సమయంలో జరిగింది. వాస్తవానికి కేదార్‌నాథ్ లో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఉదయం 6 గంటలతర్వాతినుంచి సాయంత్రం వరకు మాత్రమే హెలికాప్టర్ సేవలకు అనుమతి ఉంది. దీనికి భిన్నంగా ఆర్యన్ ఏవియేషన్ లిమిటెడ్‌కు చెందిన హెలికాప్టర్ తెల్లవారుజామునే బయలుదేరడాన్ని గమనిస్తే నిర్వాహకుల నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థం అవుతుంది. కేదార్‌నాథ్ ఆలయం హిమాలయ పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ వాతావరణం క్షణాల్లో మారిపోతూ ఉంటుంది. పైగా అంతా నిటారయిన కొండలు, లోయలతో కూడిన దట్టమైన అటవీ ప్రాంతం. అలాంటప్పుడు భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఉత్తరాఖండ్ ప్రభుత్వం హెలికాప్టర్ సేవలకు అనుమతించింది కానీ భద్రత విషయాలను పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించదు. కంట్రోల్ టవర్స్ కానీ, వాతావరణానికి సంబంధించి ముందస్తు సమాచారాన్ని అందించే ఏర్పాట్లు కానీ లేకపోవడంతో హెలికాప్టర్ ఆపరేటర్లు తమ ఇష్టానుసారం హెలికాప్టర్ సర్వీసులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదాయానికి ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రయాణికుల భద్రతను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. హెలికాప్టర్ ప్రమాదం తర్వాత ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి చేసిన ప్రకటన సైతం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. అత్యవసర సమావేశం నిర్వహించాక రెండు రోజులు పాటు కేదార్‌నాథ్‌కు హెలికాప్టర్ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో హెలికాప్టర్ సేవలకోసం కఠినమైన నిబంధనావళిని (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్)ను రూపొందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అంతేకాకుండా డిజిసిఎ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కూడా ఏవియేషన్ కంపెనీలను ఆదేశించారు. హెలికాప్టర్ సర్వీసులను క్రమబద్ధీకరించడంతో పాటుగా ఒక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు సిఎం ప్రకటించారు. ఇదంతా బాగానే ఉంది కానీ చార్‌ధామ్ యాత్రకోసం చాలా ఏళ్ల క్రితమే హెలికాప్టర్ సర్వీసులను ప్రారంభించిన రాష్ట్రప్రభుత్వం ఇంతకాలంగా ఈ అంశాలపై ఎందుకు దృష్టిపెట్టలేదనే ప్రశ్న ఎవరికైనా వస్తుంది. 2010లో హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభమయ్యాయి కానీ ఇప్పటివరకు భద్రత విషయాన్ని పెద్దగా ఎవరూ పట్టించుకున్నట్లు కనిపించదు. వాస్తవానికి కేదార్‌నాథ్ యాత్ర అత్యంత శ్రమతో కూడుకున్నది. గతంలో దుర్గమమైన పర్వత మార్గంలో కాలినడకన, వృద్ధులు, పిల్లలు లాంటి వారయితే గుర్రాల మీద ఆలయానికి చేరుకునే వారు. అయితే హెలికాప్టర్ సర్వీసును ప్రవేశపెట్టిన తర్వాత రోజు రోజుకు దానికి ఆదరణ పెరుగుతూ వచ్చింది. ప్రభుత్వ ఏజన్సీ ఐఆర్‌సిటిసితో పాటుగా పలు ప్రైవేటు ఏవియేషన్ కంపెనీలు హెలికాప్టర్ బుకింగ్‌తో పాటు సర్వీసులను కొనసాగిస్తున్నాయి. యాత్రికులు సైతం ఈ సర్వీసులకే ఎక్కువ మొగ్గు చూపుతుండడంతో ఏవియేషన్ కంపెనీల మధ్య అనారోగ్యకరమైన పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. ఫలితంగా ఏటా ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోంది. ముఖ్యంగా ఈ ఏడాది కేవలం 40 రోజుల్లోనే అయిదు ప్రమాదాలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో దాదాపు 280 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఇంకా కళ్ల ముందు మెదులుతున్న నేపథ్యంలో ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదాలు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. దట్టమైన మంచు కారణంగా చార్‌ధామ్ యాత్రలో భాగమైన నాలుగు ఆలయాలను ఏడాదిలో ఆరు నెలల పాటు మూసి ఉంచుతారనే విషయం అందరికీ తెలిసిందే. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి పర్యాటకం ప్రధాన ఆదాయ వనరు కావడంతో ఈ యాత్ర కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తూ ఉంటుంది. దీంతో భక్తుల సంఖ్య కూడా ఇటీవలి కాలంలో బాగా పెరిగింది. అదే ఇప్పుడు సమస్యలకు కారణమవుతోంది. ఆదాయంపై దృష్టిపెట్టిన ప్రభుత్వం అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపైన కూడా శ్రద్ధ చూపించాల్సి ఉంటుంది. వరస ప్రమాదాల తర్వాతనైనా రాష్ట్రప్రభుత్వం ఈ దిశగా దృష్టి సారించడం మంచి పరిణామమే. హెలికాప్టర్ సేవలపై నిఘాతో పాటుగా వాటి క్రమబద్ధీకరణ, వాతావరణంపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయడంలాంటి చర్యలు తీసుకోవడం వల్ల ప్రమాదాలను చాలావరకు నివారించవచ్చు. ఎంతో శ్రమకు ఓర్చి చార్‌ధామ్ యాత్రకు వచ్చే భక్తులు క్షేమంగా, యాత్ర ముగించుకుని స్వస్థలాలకు చేరుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.

# రాజకీయంగా డీలాపడ్డా కరీంనగర్







తొలి విడత మంత్రి వర్గ విస్తరణలో మంథని ఎంఎల్ఏ దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు మంత్రి వర్గంలో చోటు కల్పించారు. రెండవ విడత మంత్రి వర్గంలో పలువురు మంత్రి పదవులు ఆశించినా ధర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కాంగ్రెస్ అధిష్టానం అవకాశం కల్పించింది. కరీంనగర్ జిల్లాకు మంత్రి పదవి లేకపోవడంతో మంత్రి శ్రీధర్ బాబు మాత్రమే అధికార కార్యక్రమాలైన జెండా పండుగలకు హాజరు అవుతున్నారు. జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలకు అడ్లూరి, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తారంటు ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. ఒకప్పుడు మంత్రులతో కళకళలాడిన కరీంనగర్ నేడు మంత్రులు లేక జిల్లా కేంద్రం వెలవెలబోతున్న ది. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది కరీంనగర్ దుస్థితి. తెలంగాణ సాధన కో సం ఏది తలపెట్టాలన్నా కరీంనగర్ నుంచే ప్రారంభం అయ్యేది. అలాంటి పేరున్న కరీంనగర్ జిల్లా కేంద్రానికి కాంగ్రెస్ పాలనలో అసలైన నాయకుడు లేక తల్లడిల్లుతున్నది. కరీంనగర్ కేంద్రం ఒక ప్పుడు మంత్రులతో రాకతో ఎర్రబుగ్గ కారులు కుయ్యి.. కుయ్యి అనే శబ్దాలతో కాన వచ్చిన కన్నారం ఇప్పుడు మాత్రం కానరావడం లేదని అందరి నోటా అదే మాట వినిపిస్తున్నది. సమస్యలు చెప్పుకుని.. విప్పుకుందామన్న సరై'అయి'నా లీడర్ లేకపాయే ప్రజల మంచికో.. చెడుకో జిల్లా కేంద్రంగా మంత్రి ఉండాలని కోరుకుంటున్నారు.

### రాజకీయంగా డీలాపడ్డా కరీంనగర్

కరీంనగర్ జిల్లా అంటేనే ఉద్యమాల ఖిల్లా.. వెలుగులు వెలిగిన జిల్లా.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించింది. తెరాస 14 సంవత్సరాల పాలనలో ఉమ్మడి జిల్లాలో నలుమూలల నుండి మూడు నియోజక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించి మంత్రి పదవులు ఇచ్చారు. కరీంనగర్ జిల్లాకు మంత్రి వర్గ విస్తరణలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధిక ప్రాధాన్యత కల్పించారు. నగరం స్మార్ట్ సిటీ నిధులతో అద్భుతంగా మారినప్పటికీ అధికార పార్టీకి అసలైన నేత లేక జిల్లా ఇప్పుడు వెలవెలబోతున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 13 నియోజక వర్గాల్లో హుస్నాబాద్, సిద్దిపేట కొత్త జిల్లాలో ఉండగా, మిగతా 12 నియోజక వర్గాలు మాత్రం పాత కరీంనగర్‌లోనే ఉన్నాయి. 13 నియోజక వర్గాల్లో 5 స్థానాలైనా సిరిసిల్ల, కరీంనగర్, హుజురాబాద్, కోరుట్ల, జగిత్యాలలో గులాబీ జెండా ఎగిరింది. మిగతా 8 స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగిరింది. తొలి విడత మంత్రి వర్గ విస్తరణలో మంథని ఎంఎల్ఏ దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు మంత్రి వర్గంలో చోటు కల్పించారు. రెండవ విడత మంత్రి వర్గంలో పలువురు మంత్రి పదవులు ఆశించినా ధర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కాంగ్రెస్ అధిష్టానం అవకాశం కల్పించింది. కరీంనగర్ జిల్లాకు మంత్రి పదవి లేకపోవడంతో మంత్రి శ్రీధర్ బాబు మాత్రమే అధికార కార్యక్రమాలైన జెండా పండుగలకు హాజరు అవుతున్నారు. జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలకు అడ్లూరి, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తారంటు ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. రెండు పార్లమెంట్ నియోజక వర్గాలు ఉండగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని చెన్నూరు, మంథని, ధర్మపురి నియోజకవర్గాల ఎంఎల్ఎలకు మాత్రం మంత్రి పదవులు దక్కగా, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్ ఎంఎల్ఏ పొన్నం ప్రభాకర్‌కు మాత్రమే మంత్రి వర్గంలో చోటు లభించింది. కరీంనగర్ పాత జిల్లా ఒకప్పుడు వెలుగులు వెలుగగా ఇప్పుడు మాత్రం మంత్రులతో విడిపోయిన జిల్లాలు వెలుగులు వెలుగుతున్నాయని అందరినోటా అదే మాట వినిపిస్తున్నది. కాంగ్రెస్ పార్టీలో వర్గపోరుతో కరీంనగర్ జిల్లాకు సరైనా పదవులు రావడం లేదని ఆ పార్టీ నేతల్లో చర్చ జరుగుతున్నది. ఇటీవల ఉమ్మడి జిల్లాలో పలు చోట్ల జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో తోపులాట, కుస్తీలాటే.. దీనికి నిలువెత్తు సాక్షం ఎఐసిసి నేతలే అని చెప్పక తప్పదు. అప్పటి తెలంగాణ తొలి సిఎం కెసిఆర్ అండదండలతో స్మార్ట్ సిటీ హోదా దక్కించుకున్న విషయం అందరికీ తెలిసిందే. కరీంనగర్ అభివృద్ధికి నిధుల కొరత లేకున్నా నేడు అభివృద్ధి పనులకు ఆటంకాలు కలుగక తప్పడం లేదు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత కూడా కరీంనగర్ ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసింది. ప్రతి పథకాన్ని కరీంనగర్ నుండే ఆనాటి సిఎం కెసిఆర్ శ్రీకారం చుట్టారు. ఇప్పుడు మాత్రం ప్రభుత్వ పాలకుల మదిలో కానరావడం లేదు. ఎలాంటి అభివృద్ధి ముందుకు సాగడం లేదని, పని చేసే వారికి గుర్తింపు ఇవ్వడం లేదని జరిగిన కాంగ్రెస్ సమావేశాలో పార్టీ శ్రేణులు ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసి నిరసన తెలపగా, అగ్రనేతల బుజ్జగింపులతో నిరసనలు సద్దుమణిగాయి. కరీంనగర్‌కు లీడర్ అనే వ్యక్తి లేకపోవడంతో అధికారులు సైతం తమకు పని చేయడం లేదని ఆ పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న లీడర్ వద్దకు వెళ్దామన్నా మరో లీడర్‌కు సమాచారం వెళుతుందని గుట్టుచప్పుడు కాకుండా ఉంటున్నారు. ఉద్యమ పోరు జిల్లా కేంద్రంలో ఒక మంత్రినే ప్రతి కార్యకర్తకూ, ప్రతి ఒక్కరికీ పని జరుగుతుందని చెప్పుకుంటున్నారు. బిఆర్ఎస్ మాత్రం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ నెరవేర్చడం లేదని వ్యతిరేక ప్రచారం చేస్తుంటే వారి ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు సలహాలతో కూడిన కార్యక్రమాలను చేద్దామని కాంగ్రెస్ శ్రేణులు ఉన్నా కూడా ముందుకు నడిపించే నేత లేదని వారిలో చర్చ మొదలైంది. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం ఆలోచించి కరీంనగర్‌కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# భారత్‌కు పశ్చిమాసియా సెగ



ఉరుము ఉరిమి మంగలంమీద పడిన చందంగా ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య రగిలిన యుద్ధజ్వాలల ప్రభావం పరోక్షంగా భారత్‌పై పడే సూచనలు అధికంగా కనిపిస్తున్నాయి. ఇరాన్- ఒమన్ దేశాలను విభజిస్తూ, పర్షియన్ గల్ఫ్‌కు దారితీసే కీలకమైన హర్మూజ్ జలసంధికి యుద్ధం విస్తరించినట్లు తాజాగా ఆ ప్రాంతంలో మూడు నౌకలు దగ్ధమవడాన్ని బట్టి తెలుస్తోంది. అదే నిజమైతే, భారత్ సహా అనేక దేశాలు చమురు సంక్షోభంలో చిక్కుకుని విలవిల్లాడే పరిస్థితి ఎంతో దూరంలో లేదు. అత్యంత ఇరుకైన హర్మూజ్ జలసంధి ద్వారానే పశ్చిమాసియా దేశాలనుంచి ప్రపంచానికి రోజూ కోట్లాది పీపాల చమురు రవాణా అవుతూ ఉంటుంది. పశ్చిమాసియా దేశాలనుంచి భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం ఈ మార్గం ద్వారానే వస్తుంది. యుద్ధ సమయంలో ఈ మార్గం గుండా వెళ్తున్న చమురు ఓడలపై దాడులు చేసి, వైరిపక్షాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించడం కద్దు. నాలుగు దశాబ్దాల కిందట ఇరాన్ ఇరాక్ మధ్య యుద్ధం మొదలైనప్పుడు హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే చమురు ఓడలపై పరసర్పం దాడులు జరుపుకోవడంతో ప్రపంచ దేశాలు చమురు సంక్షోభంలో చిక్కుకున్న విషయం విస్మరించరాని అంశం. ఇరాన్ ఒమన్ దేశాలను విడదీసే హర్మూజ్ జలసంధిపై ఇరాన్‌దే ఆధిపత్యం. యుద్ధం ముదిరితే ఈ జలసంధిని ఇరాన్ మూసివేసే ప్రమాదం ఉంది. అలాగే ఇరాన్ నుంచి చమురును రవాణా చేసే ఓడలపై ఇజ్రాయెల్ దాడులు చేయనూవచ్చు. దీంతో చమురు అందక అనేక దేశాలు అల్లాడిపోవడం తథ్యం. భారత్‌కు సైతం ఒకప్పుడు ఇరానే అతి పెద్ద చమురు ఎగుమతిదారు. 2019లో అమెరికా ఆంక్షలు విధించడంతో ఇరాన్ నుంచి చమురు దిగుమతులు తగ్గించుకుని, రష్యా, ఇరాక్, సౌదీ అరేబియాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. హర్మూజ్ జలసంధిలో దాడులు పెరిగితే చమురు రవాణా స్తంభించిపోయి, ధరలు ఆకాశాన్నంటితే ఆ పరిణామం భారత్‌కూ ప్రమాద హేతువే. మరోవైపు దౌత్యపరంగానూ భారత్ చిక్కుల్లో పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలతో భారత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. రెండింటిలో ఏదో ఒక దేశాన్ని ఎంచుకోమంటే అది భారత్‌కు ఆత్మహత్యాసదృశమే అవుతుంది. అందుకే ఎప్పటిలాగే తటస్థ వైఖరిని అవలంబిస్తోంది. ఇటీవల షాంఘై సహకార సంస్థ ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని నిర్ద్వంద్వంగా ఖండించగా, భారత్ మాత్రం దౌత్యపరమైన మార్గాల ద్వారా యుద్ధానికి పరిష్కారం కనుగొనాలంటూ మధ్యేమార్గాన్ని అనుసరించింది. షాంఘై సహకార సంస్థలో ఇరాన్, భారత్ రెండూ సభ్యదేశాలే అయినప్పటికీ భారత్ గోడమీది పిల్లివాటాన్ని ప్రదర్శించడం అనేక విమర్శలకు దారితీసింది. బ్రెజిల్‌లో వచ్చే నెలలో జరగనున్న బ్రిక్స్ సదస్సు కూడా భారత్‌కు సంకటంగా మారే పరిస్థితి కనిపిస్తోంది. బ్రిక్స్ దేశాల కూటమిలో ఇరాన్‌కు కూడా సభ్యత్వం ఉండటంతో భారత్ పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యి చందంగా మారబోతోంది. ఇరాన్‌ను సమర్థించడం ద్వారా ఇజ్రాయెల్‌తో విభేదిస్తే అమెరికాతో కోరి కయ్యం తెచ్చుకున్నట్లే అవుతుంది. ఇక, ఇరాన్‌లో భారత్ ఇప్పటికే చేపట్టిన చాబహార్ ఓడరేవు నిర్వహణపై కూడా యుద్ధ మేఘాలు కమ్ముకున్నట్లే కనిపిస్తోంది. ఈ ఓడ రేవు కోసం భారత్ ఇప్పటికే కోట్లాది డాలర్లు ఖర్చు చేసింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఓడరేవు దెబ్బతింటే, అది భారత్‌కు తీరని నష్టం కలిగిస్తుంది. మరోవైపు ఇరాన్‌లో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులను క్షేమంగా స్వదేశానికి తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. యుద్ధ నేపథ్యంలో ఇరాన్ గగనతలాన్ని మూసివేయడంతో టెహ్రాన్ నుంచి భూమార్గం ద్వారానే విద్యార్థుల్ని తీసుకురావలసి ఉంటుంది. ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధానికి చరమగీతం పాడేందుకు అగ్రదేశాలు చేయిచేయి కలపకపోతే చమురు సంక్షోభం ప్రపంచాన్ని కుదిపివేయడం తథ్యం. ఇప్పటికే చమురు ధరలు అంతకంతకూ ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో, యుద్ధం మరింత ముదిరితే ద్రవ్యోల్బణం పెచ్చుమీరి, అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం కావచ్చు.

అయితే, అణు ఒప్పందంపై ఇరాన్ సంతకం చేస్తే తప్ప ఈ యుద్ధం ఆగేది కాదని అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ మొండికేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ తోనూ, ఇజ్రాయెల్ తోనూ స్నేహ సంబంధాలు గల భారత్ మధ్యవర్తిత్వానికి నడుం బిగించాలి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను నివారించే సామర్థ్యం భారత ప్రధానికి ఉందంటూ భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం.

Printed by RATNA GRAPHICS, at H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana. Published by CHERUKU UPENDAR on behalf of CHERUKU UPENDAR ( HAMSA PUBLICATIONS ), Printed at HYDERABAD and Pulblished at H.No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPUR MET MANDAL,Hayath Nagar, Pin: 501505, Rangareddy District/Hyderabad City,Telangana. *Editor : CHERUKU UPENDAR E-mail: prabhathasuryudueditor@gmail.com PRGI Reg No : TGTEL/25/A0555